## తాడిగడపలో..

# అక్రమ నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్..

# ప్రజాస్వామ్యానికి రెడ్ సిగ్నల్ !



**విజయవాడ/ "ఎల్లో సింగం" ప్రత్యేక కథనం:**

తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని మురళి నగర్ సచివాలయం పక్కన ఏం జరుగుతోందో ఎవరైనా వెళ్లి చూడండి – చట్టం పక్కనపెట్టి బిల్డింగులు బీభత్సంగా కట్టేస్తున్నారు. సచివాలయం పక్కనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు మాత్రం "చూడనట్టే" నటిస్తున్నారు.

### "కళ్లముందే జరుగుతున్న అవకతవకలు"

సాధారణంగా ఎవరైనా ఓ చిన్న షెడ్ కట్టినా నోటీసులు వస్తాయి, వెంటనే కూల్చేస్తారు. కానీ ఇక్కడ మాత్రం సచివాలయం ఆఫీస్ పక్కనే పెద్ద భవనం నిర్మాణం బహిరంగంగా సాగుతోంది.

ప్రజలు అడుగుతున్నారు – "ఇది చట్టం ముందు సిగ్గుచేటు కాదా?"

### "నజరానా"తో గ్రీన్ సిగ్నల్!

స్థానికంగా వినిపిస్తున్న గుసగుస – "నజరానా ఇచ్చినా చాలు, అధికారుల సిగ్నల్ గ్రీన్ అవుతుంది!" అంటున్నారు. పేదవాళ్లు గుడిసె కట్టినా కేసులు వేస్తారు, కానీ పెద్ద పెద్ద బిల్డర్లు లంచం ఇచ్చిన వెంటనే 'అన్నీ సరే సార్!' అని అనుమతులు ఇస్తున్నారు. ఇదే మన నగర పాలన స్థాయి అయితే – చట్టం కళ్ళకు గంతలు కట్టుకున్నట్లే!

### "రెండు కళ్ల న్యాయం" - పెద్దవారికి హాయీ, చిన్నవారికి కష్టాలు

పేద ప్రజలు చిన్న గుడిసె వేసిన, చిన్న తప్పు చేసిన చట్టం వెంటపడుతుంది, కానీ పెద్దవాళ్లు బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు చేసిన చట్టం కళ్ళు మూసేస్తుంది. ఇది పాలకుల కవచంలో జరుగుతున్న అవినీతి కాదా? మున్సిపల్ అధికారులు తమ జేబులు నింపుకుంటూ, ప్రజల విశ్వాసాన్ని తాకట్టుపెడుతున్నారు.

### "రాజకీయ ఆశీర్వాదం" లేకుంటే ఈ ధైర్యం ఎక్కడి నుంచి?

ఇలాంటి అక్రమ పనులు రాజకీయ సహాయం లేకుండా సాధ్యమా?
ఎవరైనా వెనుకనుంచి ఆపాదించకపోతే అధికారులు ఇంత మౌనంగా ఉంటారా?
పాలకుల ఆశీర్వాదం లేకుండా ఈ నిర్మాణం ఒక్కరోజైనా సాగేది కాదు.

### "ప్రజల ప్రాణాలకు ప్రమాదం"

నిబంధనలు లేకుండా కట్టిన భవనాలు రేపు కూలిపోతే బాధ్యత ఎవరిది?
లంచం తీసుకున్న అధికారి తలదించుకుంటాడా?
మా ప్రాణాల మీద వాళ్ల వ్యాపారం ఎప్పుడు ఆగుతుంది?
ప్రజలు ఆందోళనతో అడుగుతున్నారు – "చట్టం ఎవరికి పని చేస్తుంది?"
"అక్రమాలకు గ్రీన్ సిగ్నల్ అంటే ప్రజాస్వామ్యానికి రెడ్ సిగ్నల్"
చట్టాన్ని పక్కన పెట్టి అనుమతులు అమ్మడం కేవలం అవినీతి కాదు ు ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కడం. అధికారులు ఈ మౌనం వదిలి మేల్కొని పని చేయాలి.
లేకపోతే ప్రజలే రోడ్లపైకి వచ్చి "మా చట్టం మాకు కావాలి" అని నినాదాలు చేసే రోజు దగ్గర్లోనే ఉంది.

### ప్రజల డిమాండ్:

అక్రమ నిర్మాణాలపై తక్షణ విచారణ చేయాలి
అనుమతులు ఇచ్చిన అధికారులపై విచారణ జరగాలి
మురళి నగర్ ప్రాంతంలో బిల్డింగ్ సర్వే తక్షణమే చేయాలి
ఆర్‌టీఐ ద్వారా నిజాలు బహిర్గతం చేయాలి

### చివరి ప్రశ్న...

తాడిగడ్డ మున్సిపాలిటీ సచివాలయం పక్కనే చట్టం ఉల్లంఘన జరిగితే, నగరంలోని మిగతా ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉంటుంది? చట్టం చచ్చిపోయిందా... లేక అధికారులు దానిని చంపేశారా?
"అక్రమ నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంటే ప్రజాస్వామ్యానికి రెడ్ సిగ్నల్ ఇవ్వడమే."
ప్రజలే ఇప్పుడు గమనిస్తున్నారు... మేల్కొంటున్నారు... ప్రశ్నిస్తున్నారు!

# "ధీర్"డు పారిపోయాడు

- మూడు నెలలుగా అజ్ఞాతంలో మోసగాడు!
- కార్ల వ్యాపారం పేరిట బురిడీ.. ఖద్దరు బట్టలు మాటున మోసాలు
- 200 మందికి పైగా బాధితులు.. 30 కోట్లకు పైగా హామ్ ఫట్
- వ్యవస్థలను మేనేజ్ చేయడంలో దిట్ట.. రాజకీయ నాయకులతో చట్టా పట్టాలు
- ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో 30కి పైగా కేసులు.. అయినా ఇప్పటివరకు రికార్డుల్లో కనబడలేదు!





**గుంటూరు/ "ఎల్లో సింగం" స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం:**

అతనొక యువకుడు మహా అయితే 35 – 40 మధ్య వయసు ఉంటుంది. రాజకీయ నాయకులతో తిరుగుతుంటాడు. ఎప్పుడు ఖరీదైన కారులను వాడుతుంటాడు. ఆయనతో వ్యాపారం అంటే ఎగిరి గంతేస్తారు జనాలు. ఎందుకంటే రిటర్న్ రిటర్న్ ఆ స్థాయిలో ఉంటాయని వారిని నమ్మిస్తాడు. ప్రామిసరీ నోట్లు, చెక్కులు ఇలా ఏవి కావాలంటే అవి ఇచ్చి కోట్లాది రూపాయల వ్యాపార ఒప్పందాలు చేసుకుంటాడు. మూడు నాలుగు నెలలు వ్యవహారం సాఫీగానే సాగుతుంది అక్కడి నుంచి తన నిజ స్వరూపం బయటపెడతాడు. పెట్టుబడి పెట్టిన వారికి చుక్కలు చూపిస్తాడు ఏమైనా అంటే రాజకీయ నాయకులను వ్యవస్థలను చూపించి బెదిరిస్తాడు, భయపెడుతాడు. అందుకే కోట్లాది రూపాయలు చెల్లించుకుని కూడా ఆయనను తమ డబ్బులు తిరిగి ఇవ్వమని బతిమిలాడుకోవడం తప్ప వేరే మార్గం లేదని బాధితులు అనుకునేలా చేస్తాడు. ఇదంతా ఎక్కడో ఎవరో మనకు సంబంధం లేని ప్రాంతంలో జరుగుతున్నది అనుకునేరు .. ఈ మొత్తం వ్యవహారానికి వేదిక మన గుంటూరుకు ఆనుకొని ఉన్న పెదకాకాని గ్రామంలోనే... వివరాల్లోకి వెళ్తే..



గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గంలోని పెదకాకాని గ్రామానికి చెందిన అజయ్ ధీర్ అనే యువకుడు, కార్ల వ్యాపారం పేరుతో వందల మందిని మోసం చేశాడు. వయసు సుమారు 35–40 ఏళ్ల మధ్యలో ఉండే ఈ వ్యక్తి, ఎప్పుడూ ఖరీదైన కార్లలో తిరుగుతూ, రాజకీయ నాయకుల ఫోటోలు, పరిచయాలు చూపిస్తూ పెట్టుబడిదారులను నమ్మబలికేవాడు.

ప్రామిసరీ నోట్లు, చెక్కులు ఇచ్చి కోట్ల రూపాయల వ్యాపార ఒప్పందాలు చేసుకున్న ఈ వ్యక్తి, మొదట మూడు నాలుగు నెలలు సాఫీగా లావాదేవీలు జరిపి, బాధితుల నమ్మకం పొందాడు. ఆ తర్వాత తన నిజ స్వరూపం బయటపెట్టి, పెట్టుబడి పెట్టిన వారికి చుక్కలు చూపించడం మొదలుపెట్టాడు. తనకు రాజకీయ నాయకులు, వ్యవస్థలతో సంబంధాలున్నాయని చూపించి, వారిని భయపెట్టేవాడు. దీంతో బాధితులు తమ డబ్బులు తిరిగి ఇవ్వమని వేడుకునే పరిస్థితి ఏర్పడింది.

### కార్ల వ్యాపారం పేరిట కబంధం

తన అన్నదమ్ములు మిలిటరీలో పని చేస్తున్నారని, తండ్రి ఎక్స్ మిలిటరీ ఆఫీసర్ అని చెప్పి నమ్మబలికే అజయ్ ధీర్, మిలిటరీ వెహికిల్స్ తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముకోవచ్చని చెప్పేవాడు. అలాగే, ఖరీదైన కార్లను రెంటుకు తిప్పి రెండు మూడు సంవత్సరాల్లోనే అప్పులు తీరుస్తామని చెప్పి పెట్టుబడులు పెట్టించేవాడు.

మొదటి నాలుగు ఐదు నెలలు వారికి అద్దె డబ్బులు క్రమంగా చెల్లించి నమ్మకం కల్పించేవాడు. ఆ తర్వాత పెట్టుబడిదారులు తమ పేరిట కొన్న కార్లు ఎక్కడ ఉన్నాయో చూపించాలని, రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేయడంతో, తాను కార్లు కొనలేదని ఒప్పుకున్నాడు. పెట్టుబడులు తిరిగి సర్దుబాటు చేస్తానని చెప్పి కంటి తుడుపు చర్యలు చేపట్టాడు.

### వ్యవస్థలను మేనేజ్ చేస్తూ, బాధితులను బెదిరింపు

కొంతమందికి డబ్బులు ఇస్తానని చెప్పి తప్పించుకుంటూ, మరికొందరిని పోలీస్–రెవెన్యూ వ్యవస్థలతో బెదిరించేవాడు. గత జూన్ నెలలో అదృశ్యం అయిన ఈ వ్యక్తి, మూడు నెలలుగా అజ్ఞాతంలో గడుపుతున్నాడు. బాధితుల ఆరోపణల ప్రకారం, అతను పెదకాకానిలోనే భార్య పిల్లలతో కాంటాక్ట్‌లో ఉండి, పోలీస్ స్టేషన్‌లలో అధికారులను మేనేజ్ చేస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటున్నాడట.

### రాజకీయ పరిచయాలతో మోసం



అజయ్ ధీర్ మొదటినుంచి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటుండేవాడు. రాజకీయా నేతలతోనూ తనకు మంచి పరిచయాలు ఉన్నట్లు బిల్డప్ ఇస్తాడు. ఆయా నాయకుల పుట్టినరోజులు, పండగ రోజులు, ప్రత్యేక దినాల్లో సదరు నాయకుల ఫోటోలతో పాటు తన ఫోటోలు ఉండేలా బ్యానర్లు తయారు చేయించుకుని మీడియాలో వచ్చేలా చూసుకుంటాడు. అలాగే పెదకాకానిలో సైతం వీధి వీధికి వాటిని ప్రదర్శితమయ్యేలా మేనేజ్ చేస్తాడు. అనంతరం సదరు నేతలతో కలిసి ఫోటోలు దించుకొని వాటిని తన సోషల్ మీడియా ఎకౌంట్లో ప్రచారం జరిగేలా చూసుకుంటాడు. తనతో బిజినెస్ చేసేందుకు ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు ఆయా ఫోటోలు చూపించి ఆ నాయకులతో ఉన్న సంబంధాలను ఎక్స్పోజ్ చేసుకుంటాడు. అలాగే స్థానిక రెవెన్యూ పోలీసు వ్యవస్థలను సైతం మేనేజ్ చేస్తూ తన గొప్ప నాయకుడిగా వ్యాపారవేత్తగా గుర్తింపబడేలా బిల్డప్ క్రియేట్ చేసుకుంటాడు.

### మోసం ఎలా చేస్తాడు...

అజయ్ ధీర్ గత కొన్నేళ్లుగా కార్ల బిజినెస్ చేద్దామంటూ పలువురు వ్యక్తులను మధ్య వ్యక్తుల ద్వారా పరిచయం చేసుకుంటాడు. వారితో వివిధ సంస్థలతో తనకు వ్యాపార సంబంధాలు ఉన్నాయని చెబుతాడు. తన అన్నదమ్ములు మిలిటరీలో పని చేస్తున్నారని అక్కడి నుంచి కార్లను ఇతర వాహనాలను కొని తీసుకువచ్చి ఇక్కడ ఎక్కువ రేటు కు అమ్ముకొని సంపాదించుకోవచ్చని నమ్మ పలుకుతాడు. దీనికోసం పెట్టుబడిదారులను తనతో పాటు ఢిల్లీ, హర్యానా, ముంబై వంటి ప్రాంతాలకు తీసుకెళ్లి కొందరిని పరిచయం చేస్తాడు అలాగే హైదరాబాద్ ప్రాంతాల నుంచి ఖరీదైన కార్లను అద్దెకు తిప్పుతానని వాటి యజమానులను నమ్మించి తీసుకువస్తాడు. ఈ మేరకు వారికి డాక్యుమెంట్లు, చెక్కులు, ప్రభుత్వ సీల్ ఉన్న కొన్ని పేపర్లు ఇస్తాడు. వాటిని చూసి నమ్మిన పలువురు ఖరీదైన కార్లను అతడికి రెంట్ బేస్ మీద ఇస్తారు. వాటిని తీసుకువచ్చి ఇక్కడ వాటిని ఫైనాన్స్ కంపెనీల వద్ద కొదవ పెట్టి డబ్బులు తీసుకుంటాడు. వాటి యజమానులకు మాత్రం రెండు మూడు నెలల పాటు అద్దెను నమ్మకంగా అందజేస్తాడు. ఆ తర్వాత నెల నుంచి వారితో నెమ్మదిగా సంబంధాలు కట్ చేసుకుంటాడు. తమ వెహికల్స్ ఎక్కడ పెట్టాడు, ఎవరికి అద్దెకు తిప్పుతున్నాడో తెలియక పలువురు లబోదిబోమంటూ హైదరాబాదు లోని కాక వైజాగ్, ఏలూరు, విజయవాడ వంటి ప్రాంతాల్లో సైతం పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు.. అప్పటికే డబ్బులు వాహనాలు సమర్పించుకొని మౌనంగా ఉండి పోయిన మరి కొంతమంది సైతం ఇప్పుడు అతని దాష్టికాలపై ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తున్నారు.

### 200 మందికి పైగా బాధితులు - రూ.30 కోట్ల మోసం

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో 200 మందికి పైగా పెట్టుబడిదారులు అజయ్ ధీర్ బారిన పడ్డారని సమాచారం. వీరిలో పలువురు ప్రభుత్వ అధికారులు కూడా ఉన్నారు. అతను ఇచ్చిన ప్రామిసరీ నోట్లు, చెక్కులు నిజమైనవేనని నమ్మి కోట్లాది రూపాయలు పెట్టుబడి పెట్టిన వీరు, ఇప్పుడు మోసపోయామన్న బాధలో ఉన్నారు. నిందితుడి రాజకీయ–పోలీస్ వ్యవస్థలో ఉన్న పలుకుబడి వల్ల ఉద్యోగాలు పోతాయోనని భయపడి కొందరు మౌనంగా ఉన్నారు. పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసినా స్పందన రాక, బాధితులు ఆత్మహత్య శరణ్యం ఆలోచిస్తున్న పరిస్థితి ఏర్పడింది.

### న్యాయం కోరుతున్న బాధితులు

రూ.30 కోట్లకు పైగా వసూలు చేసి, మూడు నెలలుగా అజ్ఞాతంలో గడుపుతున్న అజయ్ ధీర్‌పై ఇప్పటికైనా చర్య తీసుకుని, తమకు రావాల్సిన సొమ్మును తిరిగి ఇప్పించాలంటూ బాధితులు అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు.

# ఆటో డ్రైవర్ సేవలో

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**- ఖాకీ చొక్కాలను ధరించి ఆటో డ్రైవింగ్ చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**- రాష్ట్రంలో అర్హత ఉన్న 2.9 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్లు నిధులు ఖాతాల్లో జమ**

**-పార్వతీపురం మన్యం జిల్లాలో లాంఛనంగా ప్రారంభించిన ఆటో డ్రైవర్ సేవలో పథకం**

**-ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున నిధులు జమ**





కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసింది. ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం... ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో...' పథకానికి శ్రీకారం చుట్టింది. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లాలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు ముఖ్య అతిథిగా హాజరైన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించి అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున నిధులు విడుదల చేసిన వారి ఖాతాల్లో జమ చేశామన్నారు.రాష్ట్రలో 2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధి చేకూరింది అన్నారు.సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించి. రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లను కేటాయించింది. నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోందని అన్నారు.అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ.261.51 కోట్లే ఖర్చు పెట్టింది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి సర్కారులో లబ్ధిదారులు సుమారు 30 వేల మంది పెరిగారని అన్నారు.

**హామీ ఇవ్వకున్నా డ్రైవర్లకు లబ్ధి చేకూర్చాం**

ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అనే కార్యక్రమం పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేద'ని స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని అన్నారు. ఒక్క లబ్ధిదారు నష్టపోకూడదని సిఎం స్పష్టం చేశారని చెప్పారు. గతానికంటే ఆర్థిక సాయం పెరగడంతో పాటు.. లబ్ధిదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని అన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనదారులకు మేలు కలిగించేలా పనులు చేపట్టింది. గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని. గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవి. వీటి రిపేర్ల ఖర్చు తడిసిమోపెడు అయ్యేది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్య నుంచి గట్టెక్కించింది. రూ.1,000కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసిందని తెలిపారు. అంతేకాకుండా పాతవాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్‌ను కుదించింది. నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు పెద్దమొత్తంలో ఉపశమనం కలిగించాలని అన్నారు. దీంతో ఆటోలు, క్యాబ్ లపై పెద్ద ఎత్తున భారం తగ్గిందని అన్నారు.

**ఫిర్యాదుల కోసం ప్రత్యేక వ్యవస్థ**

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా చేయాలని అధికారులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని . అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేకుంటే. అధికారులను కలిసి నమోదు చేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా దీని కోసం ప్రత్యేకంగా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఓ వ్యవస్థను ఏర్పాటు చేసిందని. వాట్సాప్ ద్వారా ఒక ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌ను కూడా అందుబాటులోకి తెచ్చిందని అన్నారు.వినియోగించుకోవాలనిసూచించారు.లబ్ధిదారులుతప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు విజయచంద్ర, కూటమి నాయకులు కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

---

# ఘనంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ జన్మదిన వేడుకలు

## పలు గ్రామాల్లో వైభవం గా వేడుకలు





గన్నవరం : ఎల్లో సింగం

ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. వెంకట్రావ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కోసి, మిఠాయిలు పంచి పండుగలా జరిపారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో యార్లగడ్డ అభిమానులు, టిడిపి నాయకులు యార్లగడ్డ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గన్నవరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జరిగిన కార్యక్రమం లో 50 కేజీల కేకును తమ అభిమాన నాయకులు యార్లగడ్డతో కోయించి పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి జన్మదిన వేడుకలు జరిపారు. నియోజవర్గంలోని టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై యార్లగడ్డ కు పుష్పగుచ్ఛలందించి, శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ అభిమానులు 5వేల మందికి విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు , బిజెపి రైతు మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసయ్య, టిడిపి నాయకులు దయ్యాల రాజేశ్వరరావు, గూడపాటి తులసి మోహన్, గొడ్డళ్ల చిన్న రామారావు, కోటగిరి వరప్రసాద్, దొంతు చిన్న, ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, బచ్చుల బోస్, ఆవిర్నేని భవాని శంకర్, కొల్లా ఆనంద్, చిరుమామిళ్ల సూర్యం, పాలడుగు నాని, పడమట రంగారావు, కొమ్మరాజు సుధీర్, కొమ్మారెడ్డి రాజేష్, మున్నంగి బాబురావు, మూల్పూరి సాయి కళ్యాణి, మేడేపల్లి రమ తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ జంక్షన్ ఆంజనేయస్వామి గుడి వద్ద టిడిపి నాయకులు కేక్ కట్ చేసి జనహృదయ నేత యార్లగడ్డ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దయ్యాల రాజేశ్వరరావు, అట్లూరి శీను, చింతల వెంకట శివ అప్పారావు, గార్లపాటి రాజేశ్వరరావు, వేగిరెడ్డి పాపారావు, చలసాని శ్రీను తదితరులు పాల్గొన్నారు. యార్లగడ్డ పుట్టినరోజు సందర్భంగా

దసరా ఉత్సవాల సేవా కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ అట్లూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో నూజివీడు రైల్వే స్టేషన్ వద్ద పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరుచూరి రామకృష్ణ, నల్లగంచు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. బాపులపాడు మండలం ఓగిరాల గ్రామంలో కేక్ కోసి మిఠాయిలు పంచారు. ఇంకా పలు గ్రామాల్లో వెంకట్రావ్ జన్మదిన వేడుకలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు.......

# డోన్ పట్టణంలో "ఆటో డ్రైవర్ సేవలో" పథకాన్ని ఘనంగా ప్రారంభించిన

## ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి






డోన్ నియోజకవర్గం ఎల్లో సింగం


డోన్ నియోజకవర్గంలో 1,363 ఆటో డ్రైవర్లకు రూ. 2.04 కోట్లు నేరుగా జమ డోన్ పట్టణంలో ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆటో డ్రైవర్ సేవలో" పథకాన్ని ఈ రోజు ఘనంగా ప్రారంభించారు. డోన్ పట్టణంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహం దగ్గర నుండి షాదిఖానా వరకు ఆటో ర్యాలీ నిర్వహించబడగా, గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్వయంగా ఆటో నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం షాదిఖానా వద్ద నిర్వహించిన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ,ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకష్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ. 15,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నట్లు కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక బలం చేకూరుతుందని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకష్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజలతో పంచుకున్న ప్రతి హామీని నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ముఖ్యంగా కష్టపడే ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని అన్నారు.ఆటో డ్రైవర్లు రాత్రింబవళ్లు శ్రమించి సమాజానికి సేవలందిస్తున్నారు. వారి కుటుంబ భవిష్యత్తు భద్రత కోసం ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుంది అని వివరించారు.డోన్ నియోజకవర్గంలో 1,363 మంది అర్హులైన ఆటో డ్రైవర్ల ఖాతాల్లో మొత్తం రూ. 2,04,45,000 జమ చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే ప్రతి అర్హుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీ మాళమల్లేశ్వర స్వామి.. రథోత్సవం..!

## భారీగా తరలివచ్చిన భక్తాదులు

దేవరగట్టు ఎల్లో సింగం

సెప్టెంబర్ 27 తేదీ నుండి ప్రారంభమైన దేవరగట్టు శ్రీ మాళమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం జరిగిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం అశేష భక్తజనుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా దేవరగట్టు ఆలయ కమిటీ సభ్యులు మల్లన్నగౌడ్, తిమ్మప్ప, రాము నాయక్ రాజ గౌడ్ గాది గౌడ్ మల్లికార్జున సోమప్ప డెక్యానాయక్ ఆధ్వర్యంలో ఉదయాన్నే సింహాసన దేవాలయంలో కొలువైన శ్రీ మాళమల్లేశ్వర ఉత్సవమూర్తులకు వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేకపూజలు నిర్వహించారు. సాయంత్రం వ్రతాంగ హెూమం ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని ఎదురు బసవన్న గుడి వరకు లాగారు. రథాన్ని లాగడానికి భక్తులు, యువకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పోటీపడ్డారు. రథోత్స వం కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ డిఎస్పీ వెంకటరామయ్య ఆద్వర్యంలో ఆలూరు సిఐ రామయ్య రవి శంకర్ రెడ్డి హెుళగుంద ఎస్ఐ దిలీప్ కుమార్ భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార ్యక్రమానికి ఆంధ్ర రాష్ట్రంలోని గౌరవయ్యలే కాక కర్ణాటక రాష్ట్రంలోని గౌరవయ్యలు పెద్దసంఖ్యలో తరలివచ్చి పిల్లనగోవి ఊడుతూ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామస్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



**నేడే గౌరవయ్యల ఆటలు.. ఇనువ గొలుసు తెంపుట..:**

రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాళమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం సింహాసన దేవాలయ ఆవరణలో గౌరవయ్యల ఆటలు, ఇనుప గొలుసు తెంపు కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమాలను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్నితిలకించడానికి అన్ని రాష్ట్రాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. అలాగే గౌరవయ్యల ఆటల సందర్భంగా ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రంలోని గౌరవయ్యలు పెద్దసంఖ్యలో తరలివచ్చి సోమవారం రాత్రి దేవరగట్టుకు చేరుకున్నారు. బన్ని ఉత్సవాల సందర్భంగా దేవరగట్టులో ఉన్న ఆలయాలన్నీ విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు.

# శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకారం



విజయనగరం ఎల్లో సింగం న్యూస్

ఉత్తరాంధ్ర ఇలవేల్పు విజయనగరం శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ హెూదాలో పాల్గొన్న గోవా రాష్ట్ర గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు మరియు స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు , రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి పాలవలస యశస్వి , బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ రాజేష్ వర్మ పాల్గొన్నారు.

# పాత సుంకరపాలెంలో దేవీ నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం పాత సుంకరపాలెం గ్రామంలో దుర్గ భవాని మాల ధారణ భక్తులు మరియు గ్రామ పెద్దలు పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో సుమారు 2000 మంది వరకు అన్న ప్రసాదాలు స్వీకరించారని నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా దుర్గా భవాని మాలాధారణ భక్తులు మాట్లాడుతూ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ పరిధిలో తృతీయ సంవత్సరం దుర్గాదేవి అమ్మవారి నవరాత్రి పూజ నిర్వహించడం జరుగుతుందని అన్న ప్రసాదాలు స్వీకరించారని నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా దుర్గా భవాని మాలాధారణ భక్తులు మాట్లాడుతూ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ పరిధిలో తృతీయ సంవత్సరం దుర్గాదేవి అమ్మవారి నవరాత్రి పూజ నిర్వహించడం జరుగుతుందనిరానున్న రోజుల్లో కూడా ఇలానే కొనసాగిస్తామని గ్రామస్తులు మాలాధారణ భక్తులు తెలిపారు

# నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ కార్యక్రమం నిర్వహించిన మార్కెట్ యార్డ్ వైస్ చైర్ పర్సన్



నందిగామ ఎల్లో సింగం

. పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు గత నెలలో జీఎస్టీ 12 శాతం నుంచి 15 శాతం వరకు తగ్గించడంతో వ్యవసాయ పనులకు సంబంధించిన వస్తువులను కొనుక్కోవడానికి రైతులు ఆసక్తి చూపిస్తూ ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞత ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్డీవో బాలకృష్ణ పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అందించే సేవలను రైతులు కోసం వాళ్ళు చేసే సేవలను వినియోగించుకోవాలని వారు విన్నవించారు ఈ సందర్భంగా రైతు సంఘం నాయకుడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్పర్సన్ అమ్మినేని జ్వాల ప్రసాద్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి నా కృతజ్ఞతలు రైతులు కోసం వాళ్ళు చేసే సేవలను వినియోగించుకోవాలని వారు విన్నవించారు ఈ సందర్భంగా రైతు సంఘం నాయకుడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్పర్సన్ అమ్మినేని జ్వాల ప్రసాద్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి నా కృతజ్ఞతలు గతంలో రైతులు వ్యవసాయానికి అవసరమైన వస్తువులు కొనాలంటే ఎన్నో ఇబ్బందులు పడాల్సి వచ్చేది గత నెలలో జీఎస్టీ 12 శాతం నుంచి 15 శాతం వరకు తగ్గించడంతో రైతులు వ్యవసాయ సామాన్లు కొనుక్కోవడానికి ఆసక్తి చూపిస్తూ ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం నాకు చాలా సంతోషకరంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం లకు అందించే సేవలను మర్చిపోలేనని అన్నారు

# కూటమి ప్రభుత్వంలో మరో సంక్షేమం అమలు

- ఆటో డ్రైవర్ సేవలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల
- ఎస్.కోట నియోజకవర్గంలో 2735 ఆటో డ్రైవర్స్ కి రూ.4,10,25,000/- విడుదల,
- రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆటో డ్రైవర్లు





శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని నేడు శృంగవరపుకోట నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి లాంచనంగా ప్రారంభించారు మొత్తం నియోజకవర్గంలో ఉన్న 2735 ఆటో డ్రైవర్లకు సుమారు నాలుగు కోట్ల 10 లక్షల 25 వేల రూపాయలు విడుదల చేసినట్లు ఎమ్మెల్యే కోళ్ల తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర మానవ వనరుల మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఆటోవాలాలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని ఇచ్చిన మాట ప్రకారం గా 15 వేల రూపాయల చొప్పున ఆటో డ్రైవర్ల ఖాతాలో నేడు జమ చేయడం జరిగిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ముందుకు సాగుతోందని అంతే వేగంగా అభివృద్ధిలో కూడా రాష్ట్రం పరుగులు పెడుతోందని రాష్ట్ర ప్రజల కలగన్న స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని ఇది కేవలం మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ వెజినరీ లీడర్ కావటము వలన సాధ్యం అవుతుందని దానికి సహకారంగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు బిజెపి నాయకులు సహాయ సహకారాలు అందిస్తున్నారని గత వైసీపీ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడ్డారు. కుడి చేత్తో పది ఇచ్చి ఎడమ చేత్తో వంద లాగేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో గుంతలలో పడి ఆటోలకు జరిగిన ప్రమాదాలకు లెక్కేలేదు. పోయిన ప్రాణాలు ఎన్నో? ఆటోల రిపేర్లకు వేలకు వేలు ఖర్చు చేయలేక ఆటోలు అమ్ముకున్నారు. గతంలో గ్రీన్ ట్యాక్స్ పేరుతో బాదేశారు. వైసీపీ హయాంలో గుంతలు పూడ్చే దిక్కు లేదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి వబ్బిన సత్యనారాయణ,రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, కొత్తవలస మార్కెట్ కమిటీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు,పీఏసీఎస్ ఛైర్మన్ కోళ్ల శ్రీను,మాజీ ఎంపీపీలు రెడ్డి వెంకన్న, దాసరి లక్ష్మి,టౌన్ పార్టీ అధ్యక్షులు నానిగిరి రామానాజీ, బీజేపీ నాయకులు సూర్యారావు, మల్లేశ్వరరావు,భీశెట్టి అరుణ,వబ్బిన సన్యాసి నాయుడు,కనకాల శివ, బొబ్బిలి అప్పారావు మాస్టర్, చక్కా కిరణ్, అనకాపల్లి చెల్లయ్య, పెదగాడ రాజు, కాపుగంటి వాసు,వాకాడ బాలు,మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక పక్షపాత ప్రభుత్వం ఇది !

### శ్రమజీవి చేయూతకే "ఆటో డ్రైవర్ సేవలో"...

### ఎమ్మెల్యే బేబినాయన






బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ఆటో డ్రైవర్ సేవలో పథకంతో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని రుజువైందని బొబ్బిలి నియోజక వర్గ ఎమ్మెల్యే బేబినాయన పేర్కొన్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన,బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు ల ఆధ్వర్యంలో శనివారం బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ స్వయం శక్తితో ఎదిగే శ్రమజీవికి ప్రభుత్వం చేయూతను అందించాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. గత జగన్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఒక చేత్తో రూ.10వేలు ఇస్తూనే ఫైన్ ల ద్వారా రూ.20 వేలు దోపిడీ చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు వేధింపులు లేవని, రోడ్ టాక్స్ లు, గ్రీన్ టాక్స్ లు లేవని ఎమ్మెల్యే బేబినాయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆటో డ్రైవర్ సేవలో పథకం వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గమనించి ప్రజలందరు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బేబినాయన పిలుపునిచ్చారు.అలాగే బొబ్బిలి నియోజకవర్గ రోడ్ల సమస్యలు త్వరలో పరిష్కారం అవుతుందని అన్నారు. గొల్లపల్లి నుంచి తెర్లాం వరకు రూ4.5 కోట్లతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన ఈ నెల 11వ తేదీన చేయనున్నట్లు తెలిపారు. పారాది వంతెన నిర్మాణం పూర్తయిన వెంటనే బొబ్బిలి రోడ్లను సైతం పూర్తిచేస్తామని మరొక్కమారు ఎమ్మెల్యే బేబినాయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, బొబ్బిలి నియోజకవర్గం జనసేన ఇన్ ఛార్జ్ గిరడ అప్పలస్వామి, విజయన గరం జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు, బొబ్బిలి పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు,బొబ్బిలి మం డలం టీడీపీ అధ్యక్షు వాసిరెడ్డి సత్యనారాయణ, బాడంగి మండలం టీడీపీ అధ్యక్షులు తెంటు రవి, తెర్లాం మండలం మాజీ ఎంపీపీ మరియు జెడ్పీటీసీ ప్రతినిధి నర్సుపల్లి వెంకటేష్ ,రామభద్రపురం మండలం టీడీపీ అధ్యక్షులు భాస్కరరావు, బొబ్బిలి ఆర్డీవో రామ్మోహన్ రావు, తహసీల్దార్ ఎం శ్రీను, అధికారులు, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## యథావిధిగా పీజీఆర్ఎస్

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, ఎల్లో సింగం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమాన్ని అక్టోబర్ ఆరవ తేదీ సోమవారం నాడు యథావిధిగా నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. స్థానిక కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరిస్తామని తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## భూ రీ సర్వేపై గ్రామ ప్రజలకు ప్రజలకు అవగాహన




హొళగుంద, ఎల్లో సింగం న్యూస్

హొళగుంద, మండల పరిధిలోని మర్లమడికి గ్రామ ప్రజలకు శనివారం భూ రీ సర్వే పై ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రీ సర్వే తో రైతులకు కలిగే ప్రయోజనాలను గ్రామ ప్రజలకు వివరించారు. అనంతరం రీసర్వేపై మార్ల మడికి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం రిసార్వె డిటి ముకుందరావు మాట్లాడుతూ మండల పరిధిలో భూ రీసర్వే మూడవ పైలట్ ప్రాజెక్టుగా మార్లమడికి గ్రామంలో రైతుల భూములతో పాటు గ్రామ సరిహద్దులు,నీటి వనరుల, పోరంబోకు భూములను కొలతలు వేసి ఖచ్చితమైన సరిహద్దులను ఏర్పాటు చేస్తారన్నారు. తద్వారా రైతులకు, భూ యజమానులకు శాశ్వత మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రైతుల సమక్షంలోనే భూమి కొలతలు కొలిచి భూములకు హద్దులు నిర్ణయిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసులు,గ్రామ సర్వేయర్లు మౌనేష్ ఆచారి, నాగరాజు,ప్రశాంతి,జయమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండవ కృష్ణకుమారి



నందిగామ ఎల్లో సింగం

గుంటుపల్లి గాంధీ కుమారుని రిసెప్షన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు. మండలంలో, కొణతమాత్మకూరు గ్రామంలోని వారి స్వగృహం నందు జరిగిన వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులు వంశీకృష్ణ బి మీనాక్షి లకు అక్షింతలు వేసి ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారు

**-దసరా కానుకతో ఆటో డ్రైవర్లకు కళ్లలో ఆనందం కనిపిస్తోంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-అనంతలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం అట్టహాసంగా ప్రారంభం**

**-అర్బన్ టీడీపీ కార్యాలయం నుంచి భారీ ఆటోల ప్రదర్శన**

**-ఖాకీ దుస్తులు వేసుకుని ఆటో నడిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-జిల్లాలో 9275మందికి రూ.13.91 కోట్ల లబ్ధి.. ఎమ్మెల్యే దగ్గుపాటి**






అనంతపురంఎల్లో సింగం

ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం దసరా కానుకగా ఇవాళ 2లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతపురం నగరంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి అర్బన్ టిడిపి కార్యాలయం నుంచి భారీ ఆటో ప్రదర్శన నిర్వహించారు. వందలాదిమంది ఆటో డ్రైవర్లు అర్బన్ టిడిపి కార్యాలయం వద్దకు ఆటలతో సహా వచ్చారు. అనంతరం టిడిపి నాయకులు, ఆటో డ్రైవర్లతో కలిసి ఈ ప్రదర్శన సాగింది. రవాణాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా ఖాకీ దుస్తులు ధరించి ఆటో నడుపుతూ అందర్నీ ఆకర్షించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న సభా వేదిక వరకు ఈ ప్రదర్శన సాగింది. మార్గమధ్యలో అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లాకు సంబంధించిన మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేశారు. మొత్తం 9275 మంది ఆటో రిక్షా, మాక్సీక్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్ కుటుంబాలకు రూ.13.91 కోట్ల సాయం అందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం 11లక్షల కోట్ల రూపాయల అప్పులు పెట్టిపోతే.. ముఖ్యమంత్రి చంద్రబాబు కేవలం 15 నెలల్లోనే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. ఆర్థికంగా భారమైనప్పటికీ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చుకుంటూ వస్తున్నామన్నారు. అనంతపురం నగరంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతంగా జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం నగరం నుంచే ప్రకటించడం సంతోషకరమన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ కు 15,000 రూపాయల చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. మొత్తం రాష్ట్రంలో 2లక్షల 90 వేల మందికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. జిల్లాలో 9275 మందికి, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 1137 మంది డ్రైవర్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం 436 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని చెప్పారు. ఈ పథకాన్ని ప్రతియేటా అమలు చేయడం వలన రవాణా రంగం వృద్ధి సాధ్యమవు తుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం కొంత మందికి మాత్రమే 10వేలు సాయం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాఠశాల ప్రారంభ సమయంలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు. మొత్తం 67 లక్షల మందికి పదివేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్టు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా కల్పిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ కృషి వలన రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. సంవత్సరకాలంలో అనేక పరిశ్రమలు వచ్చాయన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజల సొమ్ము ఆదాముతోందన్నారు. రానున్న నాలుగేళ్లలో అనంతపురం జిల్లాకే రెండు లక్షల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు వస్తున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించినందుకు ఆయన అర్బన్ నియోజకవర్గ ఆటో డ్రైవర్ల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, రవాణా శాఖ అధికారి సురేష్ నాయుడు, అడిషనల్ కమిషనర్ పావని, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారం, టిడిపి నాయకులు సింగవరం రవి, సుధాకర్ నాయుడు, కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పోతుల నరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, బొమ్మినేని శివ, కడియాల కొండన్న, పరమేశ్వర్, బెస్త పవన్ కుమార్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, టిడిపి జిల్లా ప్రతినిధి సరిపూటి రమణ, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, టిఎన్టియుసి నగర అధ్యక్షుడు పూల బాషా, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టిడిపి నగర కార్యదర్శి గోళ్ళ సుధాకర్ నాయుడు, కాశీ విశ్వేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్ రాయల్ మధు, మాజీ కార్పొరేటర్లు రాజారావు, సరళ, పావురాల శేఖర్, టిడిపి మహిళ నాయకురాలు వడ్డే భవాని, లక్ష్మీనాయుడమ్మ, చరిత, రమాదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు నారాయణస్వామి యాదవ్, జోగి రాజేంద్ర, ఇస్మాయిల్, నెట్టెం బాలకృష్ణ, భక్తవత్సలం నాయుడు, కృష్ణం రఘు, కమ్మూరు నాగరాజు, బోయ శ్రీనివాసులు, దాడి మల్లికార్జున, సికిందర్, దాడి శ్రీనివాసులు, ఈడిగ నాగభూషణం, బోయ నాగరాజు, సిరిశాల భాస్కర్, బళ్లారి గోపాల్, రామకృష్ణ నాయుడు, జయరాం నాయక్ ఆటో డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సేవలో విజయశ్రీ

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం



సూళ్లూరుపేట లోని శేషసాయి కళ్యాణమండపం నందు ఆటో డ్రైవర్ల సేవలో ప్రభుత్వం అనే కార్యక్రమం సూళ్లూరుపేట నియోజకవర్గం శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయ శ్రీ ఆధ్వర్యం.లో నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో నెలవల విజయ శ్రీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్ల కళ్లల్లో ఆనందం కనబడుతుందని ఎన్నికలకు ముందు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం అమలులోకి రావడం హర్షణీయం అని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది ఆటో డ్రైవర్ల ఖాతాల్లోకి ఒక్కొక్కరికి రూ 15,000 చొప్పున మొత్తం రూ 436 కోట్లు జమ అవుతున్నాయి.సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఈ పథకాన్ని ఘనంగా అమలు చేసి, ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తున్నాము.మాట ఇస్తే నెరవేర్చేదే కూటమి ప్రభుత్వం అని ఆమె చెప్పారు కార్యక్రమం ఆనందోత్సాల నడుం కేక్ కట్ చేసి అందరూ తినిపించుకున్నారు. అందరూ ఆటో డ్రైవర్ల యూనిఫాం లో సమ దుస్తులతో ఆటో కార్మికులనడుమ కలిసిపోయారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం మాట్లాడడం జరిగినది కార్యక్రమం లో సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ ఏం సి చైర్మన్ ఆకు తోట రమేష్ ఏ జి కిషోర్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆటో డ్రైవర్లు హాజరు కావడం జరిగినది.

## ఎన్టీఆర్ జిల్లాకు 8 రాష్టస్థాయి స్వచ్ఛాంధ్ర పురస్కారాలు

**-జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,(ఎల్లో సింగం)



పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణలో ఉత్తమ ప్రతిభకు పట్టం కడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛాంధ్ర పురస్కారాలు-2025లో ఎన్టీఆర్ జిల్లాకు ఎనిమిది రాష్ట్రస్థాయి అవార్డులు లభించాయని, సమష్టి కృషి ఫలితమే ఈ స్వచ్ఛ విజయానికి కారణమని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.స్వచ్ఛభారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రదానం చేస్తున్న స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డుల తరహాలో రాష్ట్ర స్థాయిలో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర అవార్డులను ప్రకటించిందని.. ఇందులో ఎనిమిది రాష్ట్రస్థాయి పురస్కారాలకు జిల్లా ఎంపిక కావడం ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు.

## ఆటో ర్యాలీ లో ప్రయాణించిన తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ





తిరుపతి అక్టోబర్ 4(ఎల్లో సింగం)

శనివారం ఆంధ్రప్రదేశ్ గ్రీన్ బ్యూటిషన్ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ సేవలో కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భారీ వర్షం కూడా మాజీ సుగుణమ్మ నివాసం వద్ద నుండి భారీ ఆటో ర్యాలీ నిర్వహించిన ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా గాంధీ రోడ్డు తిలక్ రోడ్డు పాత మున్సిపల్ ఆఫీస్ మీదుగా కచ్చపి లో జరుగు సభను ప్రగానం వరకు ఆటోలో రావడం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుపతి నగర అధ్యక్షులు చినబాబు తిరుపతి తెలుగుదేశం పార్టీ యువ నాయకురాలు బట్టే వెంకట కీర్తి రాష్ట్ర నాయకులు బిజీ కృష్ణ యాదవ్ తంపూరి భాస్కర్ యాదవ్ మన్యం శ్రీనివాసులు ఆముదాల తులసి రామ్ జయరాం రెడ్డి కోటేశ్వరరావు చరణ్తి సాగర్ హేమావతి రేవతి సుజాత భారతి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# నందిగామలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఘనంగా ప్రారంభం

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ ఎల్లో సింగం

పట్టణంలో "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ %-% లి"కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం.రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల ఊబిలో ఉన్నా కూడా ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమం పట్ల కట్టుబడి ఉంది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ, ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా డ్రైవర్ సోదరుల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తున్నాం" అని అన్నారు.నందిగామ నియోజకవర్గంలో మొత్తం 2,511 మంది లబ్ధిదారులకు రూ.3 కోట్లు 75 లక్షలు నేరుగా ఆటో మరియు క్యాబ్ డ్రైవర్ల ఖాతాలలో జమ చేయడం జరిగినట్లు ఆమె వెల్లడించారు.
ఆటో క్యాబ్ డ్రైవర్లు మాట్లాడుతూ – "గత ప్రభుత్వంలో ఇచ్చిన రూ.10,000 రోడ్ల గోతుల వలన ఆటో రిపేర్ల ఖర్చులకే ఆ డబ్బులు సరిపోయేవి కావు. కానీ ఇప్పుడు నిజంగా లిమాకు ఊరట లభించింది. ఇది చేతల ప్రభుత్వం"లిఅని సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య రైతుపేట పార్టీ కార్యాలయం నుండి సీఎం రోడ్, గాంధీ సెంటర్, మెయిన్ సెంటర్ మీదుగా పాత బస్టాండ్ సెంటర్‌లోని బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్ వరకు లిఆటో ర్యాలీలో ఆటో క్యాబ్ డ్రైవర్ సోదరులతో కలిసి ఆటోలో ప్రయాణించారుతరువాత బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు లైవ్ ప్రసంగాన్ని ఆటో, క్యాబ్ డ్రైవర్‌లతో కలిసి వీక్షించారు.లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ కావడంతో, డ్రైవర్లు ప్రధానమంత్రి గౌరవనీయులు శ్రీ నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు."థాంక్యూ సీఎం సార్ –జై చంద్రబాబు, జై పవన్ కళ్యాణ్" నినాదాలతో బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్ మారుమోగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, వివిధ హోదాల కూటమి నేతలు, వివిధ హోదాల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్లు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్లు,టిడిపి, జనసేన కార్యకర్తలు, నాయకులు,ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, రవాణా శాఖ అధికారులు,ఎమ్మార్వో,ఎండిఓ, వివిధ హోదాల అధికారులు ఆటో క్యాబ్ డ్రైవర్ల సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాత పాల్వంచ సాయిబాబా దేవాలయంలో పుణ్యస్థితి పూజలుఅన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని అన్నదానం ఎంతో పవిత్రమైనదని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచ లోని శ్రీ షిరిడి సాయిబాబా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న సాయిబాబా 107వ పుణ్యస్థితి (సమాధి) పూజోత్సవాల్లో భాగంగా శనివారం సుమారు లి1000 మంది భక్తులకు మహా అన్నదానంనిర్వహించారు. పూజారి దాసోజు సతీష్ ఆచార్యులు ఆధ్వర్యంలో షిరిడిసాయిబాబాకు అఖండ దీపారాధన, ఉద్వాసన,ధుని పూజలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ భక్తులకు అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం వస్తుందన్నారు. సాయిబాబా కు అన్నదానం ఎంతో ఇష్టమని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్తల మండలి వ్యవస్థాపకులు ఆలయ ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు,మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ,గంధ మల్ల రాజయ్య,పాశం నాసరయ్య, గూడపాటి నాగేశ్వరరావు, ముదిగొండ శ్రీనివాసరావు,బొట్టు రమేష్,చింతలచెరువు,జనార్ధన రెడ్డి,మాజీ జడ్పీటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న,వై వెంకటేశ్వరరావు, లోగాని సత్యనారాయణ,దోప్పలపూడి వెంకటేశ్వరరావు,పాశం నరసింహారావు,పాశం గోపాలరావు పెద్దింటి రాంబాబు,మహేందర్, ఉట్కూరి శ్రీను,వంగ రమేష్,రౌతు మల్లేష్,బర్ల అన్వేష్,శంకర్ రెడ్డి, అమృతవల్లి శైలజ,ముత్యాల కృష్ణవేణి,వరలక్ష్మి,కృష్ణకుమారి, పార్వతమ్మ,ఆకుల కృష్ణవేణి, సునీత,జ్యోతి,విజయలక్ష్మి, శివరంజని, సావిత్రమ్మ, గీత,సంధ్య, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం



విజయనగరం ఎల్లో సింగం న్యూస్

గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా జడ్పీ అతిథి గృహం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల ఆటో స్టాండ్ వరకు ఆటో లతో ర్యాలీ నిర్వహించిన జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు, రాష్ట్ర హోమ్ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత మరియు విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు . ర్యాలీ అనంతరం మెసానిక్ టెంపుల్ లో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ శ్రీమతి పాలవలస యశస్వి , బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్ కు దసరా కానుక





చంద్రగిరి ఎల్లో సింగం)

కుటమీ ప్రభుత్వం వాహన మిత్ర పథకం ద్వారా ఆటో డ్రైవర్ల ఆదుకున్న కూటమి ప్రభుత్వం చంద్రగిరి నియోజకవర్గం కేంద్రమైన చంద్రగిరి పట్టణంలో ఎమ్మెస్సార్ కళ్యాణ మండపం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు వాహన మిత్ర కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రామ్మోహన్ తాసిల్దార్ శివనామ సుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి ముందు చూపుతో దసరా నుండి ప్రతి సంవత్సరం 15,000 రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దానిలో భాగంగా శనివారం ఆటో వాహనదారులకు దసరా కానుక సందర్భంగా 15,000 రూపాయలను వారు ఖాతాలలో జమ చేసిన కూటమి ప్రభుత్వం ఎలక్షన్ సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు చిత్రపటానికి వాళ్ళ అభిషేకం చేసిన ఆటో డ్రైవర్లు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్ బాషా తపసి మురళి రెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో దుర్గమ్మ అనుపోత్సవం...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

విజయదశమి పురస్కరించుకొని 11 రోజులు పాటు మండపాల్లో కొలువుదీరి పూజలు అందుకున్న దుర్గామాతలను శనివారం రాత్రి ఘనంగా నిమజ్జనం చేశారు. బొబ్బిలి పట్టణంలో ఉన్న దుర్గమ్మల విగ్రహాలు, జగన్నాధపురం గ్రామంలోని సాంస్కృతిక కార్యక్రమాలు, మేళతాళ ధ్వనులతో దుర్గమ్మలను భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఉత్సవ కమిటీలు తర్వాత నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు..

# అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం...

**-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు శక్తిని, యుక్తిని అందించారు**

**-ఆటో డ్రైవర్ల సేవా పథకం పంపిణీలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**-2.90లక్షల మందికి ఆటోడ్రైవర్ల సేవా పథకం అందించాం**

**-ఇది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వల్లే సాధ్యం**

**-ప్రజల వద్దకే పాలన.. ప్రజలకోసమే పాలన...**

**-సభలో మాట్లాడిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అర్హులైన ప్రతి ఆటో, మాక్సీక్యాబ్, మోటార్ కాబ్ ఓనర్స్, డ్రైవర్లకు ఆటో డ్రైవర్స్ సేవలో అనే నినాదంతో రూ.15 వేలు అందించే పథకాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శనివారం పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి అచ్చెన్నాయుడు నర్సిపురంలో గల ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఇంటి వద్దకు చేరుకున్నారు. మంత్రికి ఎమ్మెల్యేతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే ఇంటి నుంచి పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. స్వయంగా మంత్రి అచ్చెన్నాయుడు ఆటో నడపగా ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ తదితరులు ఆటోలో కూర్చోవడం విశేషం. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన సభలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. కార్యకర్తలందరికీ ఒక శక్తిని, యుక్తిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 16 నెలల్లోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. ఐదు రూపాయలకు అన్నంపెట్టి పేదల కడుపులను నింపేవాళ్లమని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చి అన్న క్యాంటీన్ లను ఎత్తేశారని, పేదల కడుపులు కొట్టారన్నారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీ సమావేశంలో అన్న క్యాంటీన్ గురించి ప్రస్తావిస్తూ అన్నగారు స్వర్గీయ ఎన్టీరామారావు పేరు పెట్టకపోయినా పర్వాలేదు. మీ తాత,మీ నాన్న పేర్లు పెట్టి క్యాంటీన్ లను నడిపించి ఐదు రూపాయలకు పేదలకు అన్నం పెట్టాలని అన్నారు , ఒకవేళ వాళ్ల పేర్లు ఇష్టం లేకపోతే జగన్ పేరు పెట్టి క్యాంటీన్ లను నడిపించాలని కోరినా కనికరించలేదని అన్నారు.ఈ రోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ లను పునరుద్ధరించామన్నారు.గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకునే గొప్ప వ్యక్తి అన్నారు. నేను గమనిస్తూనే ఉన్నాను.. పేటీఎంగాళ్లు ఎన్ని ఆరోపణలు చేశారో.. తల్లికి వందనం రాదు.ఆడవాళ్లకు ఉచిత బస్సు రాదు. అన్నారు కాని వారి ఆరోపణలను తిప్పికొట్టామన్నారు. ఇవన్నీ సరే ఆటో డ్రైవర్లకు ఏమి చేశారని అన్నారు.కాని ఇప్పుడు రాష్ట్రంలో 2.90లక్షల మంది ఆటో, మాక్సీక్యాబ్, మోటార్క్యాబ్ డ్రైవర్ల ఖాతాలో రూ.15వేలు చొప్పున జమచేయడం జరిగిందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 4900 మందికి ఈ పథకం అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్-6 సూపర్ హిట్ అవ్వడాన్ని వైసీపీ పేటీఎం గాళ్లు ఓర్వలేకపోతున్నారన్నారు. చెప్పిందే చేస్తాం....చేసిందే చెబుతాం.. వైసీపీ నాయకుల్లా మాయమాటలు చెప్పమని అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం, మహిళల ప్రభుత్వం, పేదల ప్రభుత్వం అని అన్నారు. గొప్ప నాయకుడు, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో పనిచేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వ పాలనలో దాదాపుగా 30వేలు వరకు పన్ను ఉండేదని, కూటమి ప్రభుత్వం కేవలం పదివేలు కూడా లేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరిని ముందుకు తీసుకెళ్లిన బాధ్యత తీసుకుందన్నారు. పేటీఎం గాళ్లు చేసిన అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని ప్రజలందరూ గమనించాలన్నారు. అనంతరం పార్వతీపురం నియోజకవర్గంలోగల పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట మండలాల్లోని ఆటో డ్రైవర్లకు చెక్కులను పంపిణీ చేశారు. ఆటో డ్రైవర్లకు ఈ పథకం అందుకున్న ప్రతీ ఆటో డ్రైవర్కు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# బి.ఆర్ అంబేద్కర్ ను రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవద్దు

**- విగ్రహాల పరిరక్షణకు కొత్త చట్టాలను తీసుకురావాలి**

**-సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి**

**-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల**

**-దేవళం పేటలో పర్యటించి, రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని పరిశీలించిన ఎంపీ ఎమ్మెల్యేలు**

**-దళితుల ఆశాజ్యోతి అంబేద్కర్ విగ్రహానికి నిప్పి పెట్టడాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రజాప్రతినిధులు**

జీడి నెల్లూరు దేవళం పేట (ఎల్లో సింగం) ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తమ రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవడం మంచిది కాదని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ హితవు పలికారు.విగ్రహాల పరిరక్షణకు కొత్త చట్టాలను తీసుకొచ్చి, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని వారి సూచించారు.గంగాధర నెల్లూరు నియోజకవర్గం, వెదురు కుప్పం మండలం, దేవళం పేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడాన్ని తీవ్రంగా పరిగణించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్,చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్.రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, వెదురు కుప్పం మండల అధ్యక్షులు లోక నాథ రెడ్డి, యాదవసాధికార జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్,మాజీ ఎం.పి.పి.మోహన్ మురళీ కూటమి నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నేతలతో కలిసి శనివారం దేవళం పేటలో పర్యటించారు.ముందుగా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని అన్నారు. ప్రపంచ దేశాలలో ఆయనకున్న కీర్తి ప్రతిష్టలు అనన్య సామాన్యమన్నారు.ఆ మహోన్నత వ్యక్తి విగ్రహానికి నిప్పు పెట్టడం దురదృష్టకరమన్నారు. జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ వెంటనే స్పందించి, కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమాజంలో సామరస్యతను దెబ్బతీయడానికి కొందరు చేస్తున్న కుట్రను ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం.., పోలీస్ శాఖ కూడా ఇలాంటి సంఘటనలను తీవ్రంగా పరిగణించాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సి.ఆర్ .రాజన్ మాట్లాడుతూ.. సమాజంలో అలజడులు సృష్టించేందుకే వైకాపా నాయకులు మహానుభావుడు అంబేద్కర్ను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని దుయ్య బట్టారు.వారి వ్యూహం ఫలించలేదని.., ఈ విషయాలన్నీ ప్రజలకు తెలుసునన్నారు. రాబోయే రోజుల్లో వైసిపి నేతలకు గుణపాఠం తప్పదు అన్నారు.



# శహభాష్.. కురవి పోలీస్...

వరంగల్/ "ఎల్లో సింగం" ప్రతినిధి: వరంగల్ పట్టణంలోని శివనగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ సహనాబేగం, తన ఇద్దరు మానవరాళ్లతో కలిసి మహబూబాబాద్ కి వచ్చి కురవి గేట్ వద్ద ఆటో ఎక్కి బేతోల్ స్టేజి లో దిగి తన చెల్లి ఇంటికి వెల్లింది.. ఇంటికి వెళ్ళిన తర్వాత ఆమె తన బ్యాగ్ ని ఆటో లో మర్చిపోయిన విషయం గుర్తుకు వచ్చి బోరున విలపిస్తూ వెంటనే బాధితురాలు కురవి పోలీస్ స్టేషన్ కు చేరుకుని సమాచారం ఇచ్చింది..వెంటనే స్పందించిన కురవి సెకండ్ ఎస్ఐ జయకుమార్, మహిళా కానిస్టేబుల్ అనిత, కానిస్టేబుల్ రమేష్ లు సాంకేతికత ఆధారంతో ఆటో మరిపెడ వైపు వెళ్తుందని గుర్తించారు. బాధితురాలిని పోలీస్ వాహనంలో ఎక్కించుకొని పురుషోత్తమయగూడెం వద్ద ఆ..ఆటోను గుర్తించి ఆపారు. ఆటోలో చెక్ చేయగా బ్యాగ్ దొరకడంతో పాటు బ్యాగ్ లో ఉండాల్సిన తులం బంగారం, రెండు స్మార్ట్ సెల్ ఫోన్స్ కూడా భద్రంగా దొరికాయి. కురవి పోలీస్ లు అత్యంత వేగంగా స్పందించిన తీరుకు బాధితురాలు కన్నీటి పర్యాంతమవుతూ ధన్యవాదాలు తెలిపింది. సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో అత్యంత చాకచక్యంగా, వేగంగా బాధితురాలికి న్యాయం చేసిన కురవి పోలీస్ ల పనితీరును ప్రతి ఒక్కరూ శహభాష్ అంటూ అభినందిస్తున్నారు.



# మాది ప్రజా సంక్షేమ ప్రభుత్వం

## ఆటో డ్రైవర్లకు అండగా నిలిచింది

**-ఆటో డ్రైవర్ల సేవలో తరించేందుకు ముందుకొచ్చింది**
**-ఇదే ఏ.పి సియం చంద్రబాబు పాలనాదక్షత.**
**-ఆటో కార్మికులు కూడా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉండాలి.**
**-ఎన్డీ.ఏ. సర్కార్ గొప్పతనాన్ని చాటాలి**
**-చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**
**-జిల్లా వ్యాప్తగా ఆటో మిత్ర ద్వారా 6777 మంది లబ్ధి 10.16 కోట్ల రూపాయలు బ్యాంకు ఖాతాలకు జమ**
**-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**
**-సూపర్ సిక్స్ సూపర్ హిట్**
**-ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్**



చిత్తూరు,అక్టోబర్ 4(ఎల్లో సింగం)
మాది ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే సంక్షేమ ప్రభుత్వమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. అందుకే ఆటో కార్మికుల కష్టాన్ని గుర్తించి, ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకాన్ని తీసుకొచ్చి, వారికి ఏటా 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, ఆదుకుంటోందని ఆయన తెలియజేశారు. ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనా అధ్యక్షతకు నిదర్శనమని కొనియాడారు. మంచి చేసే కూటమి ప్రభుత్వ గొప్పదనాన్ని ఆటో కార్మికులు చాటి చెప్పాలని ఎంపీ సూచించారు.శనివారం చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో ఆటో డ్రైవర్ సేవలో అనే పథకాన్ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,నగర మేయర్ అముద, చూడ చైర్మన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సివిఆర్ రాజన్, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజలు కూటమి ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వ సహకారాన్నిఅందిపుచ్చుకోవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని తెలిపారు ఆటో డ్రైవర్లు స్వయం కృషితో ఉపాధి సృష్టించుకొని చరిత్ర సృష్టిస్తున్నారని అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు తీర్చడం కోసం ప్రభుత్వం అన్ని ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తుందన్నారు.ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అందించిన రూ.15000 ఆర్థిక సాయం కుటుంబ అవసరాల కోసం వినియోగించుకునే అవకాశం లభించిందన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ఎలాంటిఇబ్బందులుకలగకుండా చూసుకునే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారు లబ్ధిదారుల జాబితాలో లేకపోతే సమస్యను పరిష్కరించి వారిని లబ్ధిదారుల జాబితాలో చేర్చుతామని వివరించారు.ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలి. ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించవద్దుఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆర్థిక సాయం డ్రైవర్ల ఖాతాల్లో పడ్డాయి ఈరోజు జిల్లాలో అన్ని నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని సుమారు 6777 మంది లబ్ధిదారులకు 10.16 కోట్ల రూపాయలు వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు డ్రైవర్ లందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు త్వరలో రవాణా రంగంలో మంచి మార్పులు ప్రభుత్వం తీసుకురావడానికి చర్యలు చేపడుతూ ఉన్నదని తెలిపారు, ఆటో డ్రైవర్లకు తక్కువ వడ్డీతో, రుణం అందించడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నది తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్లిన సందర్భంలో కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారుఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రూ.4000 కు పెంచామన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15000 పెన్షన్ అందిస్తున్నామన్నారు. దీపం -2 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. స్త్రీశక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. తల్లికి వందనం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి ఏటా రూ.15000 ఆర్థిక సాయం చేశామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేశామన్నారు.
ఆటోడ్రైవర్లు ఆత్మాభిమానంతో వ్యవహరిస్తూ మహిళలకు గౌరవం అందించాలన్నారు. ఎవరైనా తమ వెహికిల్ లో వస్తువులు పోగొట్టుకుంటే తిరిగి తెచ్చి ఇచ్చే విధానం అభినందనీయమన్నారు. పరిమితికి మించి ఎక్కువ మందిని ఆటోలో ఎక్కించుకొని ప్రమాదకర రీతిలో ప్రయాణం చేయడాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. అనంతరం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 1402 మంది లబ్ధిదారులకు రూ 2,10,30,000 లు మెగా చెక్కును పంపిణీ చేశారు.అనంతరం వర్చువల్ విధానం ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని సభికులు తిలకించారు అంతకు మునుప చిత్తూరు గాంధీ విగ్రహం నుండి భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నాగయ్య కళాక్షేత్రం వరకు నిర్వహించారుఈ కార్యక్రమంలో డిటిసి నిరంజన్ రెడ్డి, జడ్పీ సీఈవో రవి కుమార్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకం

### అమాత్యులు, జిల్లా కలెక్టర్ ఆటో డ్రైవర్లుగా మారిన స్ఫూర్తిదాయక దృశ్యం!

**-ఆటో నడిపిన వర్మ, నాగరాణి**
**-ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం**





భీమవరం, "ఎల్లో సింగం" ప్రతినిధి,
భీమవరం మున్సిపల్ కార్యాలయంలో "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమాన్ని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ప్రారంభించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే మరియు పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో మొత్తం 8,489 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.12.73 కోట్లు జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మరియు జిల్లా కలెక్టర్ లబ్ధిదారుల తరపున ఆటో యూనియన్ ప్రతినిధులకు నమూనా చెక్కును అందజేశారు.కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆటో డ్రైవర్ యూనిఫాంలు ధరించి స్వయంగా ఆటో నడిపారు. ఈ దృశ్యం చూసి పాల్గొన్న వారంతా చప్పట్లు కొడుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ చర్య ఆటో డ్రైవర్ల పట్ల ప్రభుత్వానికున్న ఆప్యాయతను, మద్దతును ప్రతిబింబించింది. అదే సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమంలో చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని డిజిటల్ స్క్రీన్లపై ప్రజలు వీక్షించారు.తొలుత ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు భీమవరం పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన 200 ఆటోల ర్యాలీకి జెండా ఊపి ప్రారంభం చేశారు. కార్యక్రమంలో జిల్లా, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాచర్ల పట్టణ సీఐ పచ్చిపాల ప్రభాకర్



మాచర్ల/ "ఎల్లో సింగం" ప్రతినిధి:
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ సిఐ పచ్చిపాల ప్రభాకర్ మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం సాయంత్రం మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ సమీపంలో దుర్గీకి చెందిన వ్యక్తి మద్యం మత్తులో తన కారును అతివేగంగా నడుపుతూ నకరికల్లుకు చెందిన నాగూర్ వలి కుటుంబ సభ్యులతో కలిసి నాగార్జునసాగర్ వెళ్లి వస్తూ మాచర్ల నెహ్రూ నగర్ సమీపంలో టీ తాగేందుకు ఆటో ఆపి రోడ్డు పక్కన నిలిచి ఉన్న నాగూర్ వలిని అతివేగంతో మద్యం మత్తులో ఢీ కొట్టాడు. దీంతో వలి తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో పడి ఉన్నాడు అక్కడ ఉన్నవారు వైద్యశాలకు తరలించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతోఆ సమయంలో అటుగా వెళ్తున్న మాచర్ల పట్టణ సిఐ పచ్చిపాల ప్రభాకర్ వెంటనే తన వాహనాన్ని ఆపి, గాయపడిన వ్యక్తిని స్వయంగా తన వాహనంలో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం గమనించిన అక్కడ ప్రజలు సీఐ చూపిన మానవత్వానికి అభినందనలు తెలిపారు. సహజంగా పోలీసులంటే సమాజంలో భయం, వ్యతిరేక స్వభావాలు ఉంటాయి. కానీ వారిలో కూడా మానవత్వం ఉంటుందని గమనించిన ప్రజలు సీఐ మంచితనంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆటో డ్రైవర్ల సేవా పథకం ప్రారంభం

## దేవీపట్నం మండల జనసేనపార్టీ అధ్యక్షులు చారపు వెంకటరాయుడు





**దేవీపట్నం అక్టోబర్ 4 (ఎల్లో సింగం ప్రతినిధి):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మిరియాల శిరీష దేవి గారి అద్వర్యం ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు లైవ్ స్ట్రీమింగ్ ఎర్పాటు చేసి అంగరంగా వైభవంగా ఆంధ్రప్రదేశ్ మొత్తం ఎన్నికలకు ముందు చంద్రబాబు గారు ఇచ్చిన మరో హామీ ఈరోజు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హామీ అమలులో ముందడుగు వేసింది. ఆటో డ్రైవర్ల సేవలో' పథకం కింద 2,90,669 మంది ఆటో డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.436 కోట్లను జమ చేస్తోంది కూటమి ప్రభుత్వం. ఒక్కో డ్రైవర్ కు ఏడాదికి రూ.15,000ల ఆర్థిక సాయం ఈ పథకం కింద అందుతుంది..సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యుటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ నారా లోకేష్ గారు కూటమి నాయకుల చేతులు మీదుగా చెక్కును అందించగా నిమిషం వ్యవధిలోనే ఆటో డ్రైవర్ల ఖాతాల్లోకి జమ కావటం తో వారి ఆనందనికి అవదులు లేకుండాపొంది అలానే కొంతమంది ఆటో డ్రైవర్లు చలానాలు, కాగితాలు సరిగ్గా లేనదువలన పెండింగల్లో ఉన్నాయని వాటిని సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యుటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ నారా లోకేష్ గారు కూటమి నాయకుల చేతులు మీదుగా చెక్కును అందించగా నిమిషం వ్యవధిలోనే ఆటో డ్రైవర్ల ఖాతాల్లోకి జమ కావటం తో వారి ఆనందనికి అవదులు లేకుండాపొంది అలానే కొంతమంది ఆటో డ్రైవర్లు చలానాలు, కాగితాలు సరిగ్గా లేనదువలన పెండింగల్లో ఉన్నాయని వాటిని త్వరగా సరిచేసుకుని సచివాలయాల్లో అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో 11మండలాల టీడీపీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనగా దేవీపట్నం మండలం టీడీపీ మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు,మాజీ టీడీపీ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు జడ్పీటీసీ లు,సొసైటీ అధ్యక్షులు,జిల్లా రాష్ట్ర నాయకులు , బీజేపీ మండల అధ్యక్షులు కారం రామన్న దొర కార్యకర్తలు పాల్గొనగ, బీజేపీ మండల అధ్యక్షులు కారం రామన్న దొర కార్యకర్తలు పాల్గొనగ, జనసేనపార్టీ మండల అధ్యక్షులు చారపు వెంకటరాయుడు ప్రధాన కార్యదర్శి కొమరం దొరబాబు, సీనియర్ నాయకులు తాళ్లూరి పవన్ కుమార్ రెడ్డి, ఐనవిల్లి భద్రం, కోండ్ల సురేష్ రెడ్డి, ఐనవిల్లి భద్రం,మీడియా కోఆర్డినేటర్ కారం దుర్గాప్రసాద్ మొదలైన కూటమి నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో తెలంగాణ టీడీపీ అధ్యక్షుడి నియామకం?

## ఈ ముగ్గురిలో ఎవరికి ఛాన్స్..

**హైదరాబాద్/ "ఎల్లో సింగం" ప్రతినిధి:** ఒకప్పుడు ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రిక్‌గానే నడిచింది. రాష్ట్ర విభజన తర్వాత ఓవర్ టు అమరావతి అయిపోయింది. అయినా ఇప్పుడు తెలంగాణలో క్యాడర్, లీడర్లు ఉండటంతో పాటు.. మూడు నాలుగు జిల్లాల్లో పట్టున్న పార్టీ..పావులు కదుపుతోందట సైకిల్ పార్టీ. త్వరలో కొత్త అధ్యక్షుడిని నియమించి.. పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ప్రకటించబోతున్నాట. తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తేవాలనే ప్లాన్‌లో ఉన్నారట చంద్రబాబు. స్థానిక ఎన్నికలతో పాటు జిహెచ్ఎంసి ఎన్నికల్లో పోటీ చేసే యోచనలో టీడీపీ పార్టీ ఉన్నట్లు టాక్.తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నారు టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు. కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా తర్వాత తెలంగాణ టీడీపీకి అధ్యక్షుడు లేకుండా పోయాడు. దాదాపు రెండేళ్లుగా తెలంగాణలో పార్టీకి అధ్యక్షుడు లేడు. దీంతో పార్టీ ఏ కార్యక్రమాలను చేపట్టలేకపోతోంది. దీంతో అసలు రాష్ట్రంలో పార్టీ మనుగడలో ఉందా అన్న సందేహంతో టీడీపీలో ఉన్న నేతలు, క్యార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఆలస్యం చేయకుండా తెలంగాణ టీడీపీకి అధ్యక్షుడిని నియమించాలని పార్టీ ముఖ్య నేతలు కొందరు చంద్రబాబుకు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. దీంతో తెలంగాణ నేతలతో ఇటీవల టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన చంద్రబాబు..పార్టీ పరిస్థితిపై ఆరా తీసినట్లు సమాచారం.పార్టీని మెల్లమెల్లగా యాక్టీవ్ మోడ్‌లోకి తీసుకురావాలని చంద్రబాబు డిసైడ్ అయినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందులో భాగంగా తెలంగాణ టీడీపీ అధ్యక్షుడి నియామకం చేపట్టాలని ఆయన నిర్ణయించినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా త్వరలోనే పూర్తిస్థాయిలో కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తానని తెలంగాణ టీడీపీ నేతలకు చంద్రబాబు హామీ ఇచ్చారట.

**అధ్యక్ష పదవిని ఆశిస్తున్న ఆ ముగ్గురు..**

ఈ క్రమంలో తెలంగాణ టీడీపీకి ఎవరిని అధ్యక్షుడిగా నియమించాలన్న దానిపై చంద్రబాబు సమాలోచనలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం టీటీడీపీలో కీలకంగా ఉన్న అరవింద్ కుమార్ గౌడ్‌తో పాటు పార్టీలో చేరబోతున్న తీగల కృష్ణా రెడ్డి, ఇటీవల పార్టీ సభ్యత్వం తీసుకున్న బాబు మోహన్ తెలంగాణ టీడీపీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారట.ఆ మధ్య చంద్రబాబును కలిసిన బాబు మోహన్ తనకు తెలంగాణ అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వాలని తన మనసులోని మాటను బయటపెట్టారట. ఇదే సమయంలో హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నారు. చాలా రోజుల క్రితమే హైదరాబాద్‌లో చంద్రబాబును కలిసిన తీగల..ఈ నెలలోనే అఫీషియల్‌గా సైకిల్ ఎక్కేందుకు రెడీ అవుతున్నారట. ఈ క్రమంలో .ఈ నెలలోనే అఫీషియల్‌గా సైకిల్ ఎక్కేందుకు రెడీ అవుతున్నారట. ఈ క్రమంలో తీగల కృష్ణారెడ్డి కూడా టీటీడీపీ అధ్యక్ష్య పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

**అధ్యక్షుడితో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకం..**




ఇక ముందు నుంచి టీడీపీ పార్టీలో కీలకంగా ఉన్న పొలిటి బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్ పార్టీ అధ్యక్ష రేసులో ఉన్నారట. దీంతో ఎవరిని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమించాలన్నదానిపై డైలమా కొనసాగుతున్నట్లు చెబుతున్నారు. టీడీపీకి అధ్యక్షుడితో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కూడా నియమించాలని చంద్రబాబు డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరులో హైదరాబాద్ రాబోతున్న చంద్రబాబు..ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో పార్టీ ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేసి అందరితో చర్చించి పార్టీ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకంపై నిర్ణయం తీసుకోనున్నారని సమాచారం.స్థానిక సంస్థలు, ఆ తర్వాత జరిగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేసి తెలంగాణలో టీడీపీ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేయబోతోందట. ఇప్పటికీ తెలంగాణలో తమకున్న హార్డ్ కోర్ క్యాడర్‌లో జోష్ నింపి..ఇక్కడ పార్టీకి పూర్వవైభవం తేవాలనే లక్ష్యంతో చంద్రబాబు ముందుకు వెళ్తున్నారన్న చర్చ జరుగుతోంది.

# ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని ఈనెల 13వ తేదీన ఐటీడీఏ తరలిరండి.

**దేవీపట్నం (ఎల్లో సింగం ప్రతినిధి):** 2025 మెగా డీఎస్సీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడంతో ఆదివాసి నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగింది.కావున ఏపీ సీఎం ఎన్నికల ముందు అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు జీవో నెంబర్ 3 పునరుద్ధరించి ప్రత్యామ్నాయ జీవో ప్రకటించి స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతోనే 100% ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీ అమలు చేసి తక్షణమే ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ ఛైర్మన్, ఆదివాసీ హక్కులు ఉద్యోగాల సాధన కమిటీ సలహాదారు తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలోని రామాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆదివాసి హక్కుల ఉద్యోగాల సాధన కమిటీ డివిజన్ ప్రెసిడెంట్ మడి మురళి దొర అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి టీఎసి ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించి తక్షణమే ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని లేకుంటే ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించే వరకు శాంతియుత ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. తక్షణమే ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించి స్థానిక ఆదివాసీ నిరుద్యోగులుతోనే భర్తీ చేయాలని, అలాగే 1/59,1/70 చట్టాలను,అటవీ హక్కుల చట్టం,పెసా చట్టం,2013 పోలవరం భూసేకరణ చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని,ఆదివాసీప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ..ఈ నెల



13వ తేదీన రంపచోడవరం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి ఆదివాసీ ప్రజలందరూ కూడా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల ఉద్యోగాల సాధన కమిటీ మండల ప్రధాన కార్యదర్శి మిర్తివాడ సాయికిరణ్ రెడ్డి,మిర్తివాడ సూరారెడ్డి,మండల ప్రెసిడెంట్ చవలం విద్యాసాగర్,మండల కోశాధికారి సారపు నవీన్ కుమార్,కారం రంగారావు దొర,కుంజం శ్రీనివాసు దొర,కొమరం గణేష్ దొర,తుర్రం రమేష్ దొర,తుర్రం రామకృష్ణ దొర,సంధ్య మొదలైన వారు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం క్యాబ్, ఆటో డ్రైవర్లకు పెద్దపీట

## శాసనసభ్యురాలు, లెజిస్టేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి





**రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి):** ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వారు, ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ వారు, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ వారు ఉమ్మడి ప్రభుత్వం నాయకులు టెలికాస్ట్ ద్వారా ఆటో డ్రైవర్ల సేవ లో పథకం ప్రారంభోత్సవం సందర్భముగా రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం కార్యక్రమానికి రంపచోడవరం శాసన సభ్యురాలు, లెజిస్టేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, రాష్ట్ర ఎస్టీ కమిటీ డైరెక్టర్ శ్రీమతి దేబోరా సునీత, రాష్ట్ర పరిశ్రమల శాఖ సంస్థ డైరెక్టర్ పెద్దిరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోత లక్ష్మణరావు, రాష్ట్ర మైనార్టీ డైరెక్టర్ షేక్ సుభాని అదేవిధంగా ఉమ్మడి ప్రభుత్వ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం శాసన సభ్యురాలు, లెజిస్టేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఆటో డ్రైవర్ల సేవ లో పథకం ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె అన్నారు. రంపచోడవరం మండలంలో 178 మంది ఆటో డ్రైవర్లకు, మారేడుమిల్లి మండలంలో 78 మంది ఆటో డ్రైవర్లకు, గంగవరం మండలంలో 98 మంది ఆటో డ్రైవర్లకు, అడ్డతీగల మండలంలో 146 మంది ఆటో డ్రైవర్లకు,రాజవొమ్మంగి మండలంలో 128 ఆటో డ్రైవర్లకు, వైరామవరం మండలంలో 58 మంది ఆటో డ్రైవర్లకు,దేవీపట్నం మండలంలోని 155 మంది ఆటో డ్రైవర్లకు, చింతూరు మండలంలో 213 మంది ఆటో డ్రైవర్లకు, కూనవరం మండలంలో 109 మంది ఆటో డ్రైవర్లకు, ఎటపాక మండలంలో 67 మంది ఆటో డ్రైవర్లకు, వి ఆర్ పురం మండలంలో 128 మంది ఆటో డ్రైవర్లకు మొత్తం రంపచోడవరం, చింతూరు డివిజన్లో 11 మండలాల్లో 1355 మంది ఆటో డ్రైవర్లకు 2 కోట్ల 3 లక్షల 25 వేల రూపాయలు ఆటో డ్రైవర్ల బ్యాంకు అకౌంట్లో 15 వేల రూపాయలు చొప్పున జమ చేయడం జరిగిందని ఆమె అన్నారు. ప్రతి సంవత్సరం ఆటో డ్రైవర్లకు 15వేల రూపాయలు బ్యాంక్ అకౌంట్ లో జమ చేసే విధంగా మన ఉమ్మడి ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. మన రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం వచ్చి 16 ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. మన రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం వచ్చి 16 నెలలు అవుతుందని ఈ 16 నెలల్లో ప్రతి పేదవాడు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఉమ్మడి ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ ద్వారా సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా మన రాష్ట్రంలో విద్యను అభివృద్ధి చేసే విధంగా డీఎస్సీ ద్వారా సుమారు 16 వేల పైబడి టీచర్లను నియమించడం జరిగిందని ఆమె అన్నారు. వివిధ రకాలైన పింఛన్లు ప్రతి నెల ఒకటో తారీకు నే లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పింఛన్లు అందజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. మన రాష్ట్రంలో పేదవారికి ప్రతి సంవత్సరం దీపం పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అమలు జరుగుతుందని ఆమె అన్నారు. పేదవారికి నాలుగు కేజీల గ్యాస్ సిలిండర్ స్థానంలో 14 కేజీల గ్యాస్ సిలిండర్ మార్చుకునే విధంగా వెసులుబాటు కల్పించడం జరిగిందని ఆమె అన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళ ఉచితంగా బస్సు ప్రయాణం చేసే విధంగా స్త్రీ శక్తి పథకం మన ఉమ్మడి ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని అదేవిధంగా ఏజెన్సీ లో ఉన్న యువతులు మైదాన ప్రాంతానికి వెళ్లి పెద్ద పెద్ద చదువులు చదువుకునే విధంగా ఈ ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. మన రాష్ట్రంలో అన్ని రంగాలలో మహిళలు ముందుండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఆమె అన్నారు. మన రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 22 మంది మహిళా శాసనసభ్యులు ఉన్నారని ఆయా నియోజకవర్గాలలో సమస్యలు తెలియజేసే విధంగా మహిళా శాసనసభ్యులకు ఎక్కువ టైం మాట్లాడే విధంగా అవకాశం ఇస్తున్నారని ఇది మహిళలకు ఇస్తున్న కూటమి ప్రభుత్వము గౌరవమని ఆమె అన్నారు. వివిధ రకాలైన నిత్యవసర వస్తువులు, ఆటోలు, ఎలక్ట్రికల్ వస్తువులు పేదవారు విక్రయించే విధంగా సూపర్ జీఎస్టీ ద్వారా భారీగా రేట్లు తగ్గించడం జరిగిందని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఏటీఎం తరహాలో రేషన్ కార్డు లబ్ధిదారులు ఎక్కడైనా రేషన్ తీసుకుని విధంగా స్మార్ట్ రేషన్ కార్డు ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో క్వాలిటీ విద్యను అందించే విధంగా ప్రతి సంవత్సరం డీఎస్సీ నిర్వహించే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యకరంగా ఉండే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. నా సొంత ఖర్చులతో అసెంబ్లీ నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లో అంబేద్కర్ సెంటర్ నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వరకు రోగులను తీసుకొని వెళ్లి తీసుకువచ్చే విధంగా ఆటోను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబు రమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ డైరెక్టర్ గొర్లె దెబోరా సునీత, %ూవీజ% చైర్మన్ లోతా లక్ష్మణ రావు,జనసేన ప్రతినిధులు, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసరావు, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంతమోహన్, గురుకు శేషు కుమార్, పల్లాల వెంకటరెడ్డి, పొత్తూరి కాంతారెడ్డి,, గోళ్ళ చంటిబాబు, జమాల్ ఖాన్, రాష్ట్ర పరిశ్రమలు మరియు మౌళిక వసతులు కల్పన విభాగం డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాన్,రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కనిగిరి రాంబాబు, మొల్లేరు సొసైటీ అధ్యక్షులు పాము అర్జున్, అడ్డతీగల సొసైటీ అధ్యక్షులు బూర్లె హరిబాబు, మాజీ సర్పంచ్ నిరంజనీదేవి, తెదేపా సీనియర్ నాయకులు అడబాల బాపిరాజు, పండా బాబీ, జొన్నల రాంబాబు,ఎడ్ల శ్రీనివాస్, సీతపల్లి, దేవీపట్నం దేవస్థానం చైర్మన్ పాలమండలి సభ్యులు ఏపీవో జనరల్ డిఎన్వి రమణ, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు రాజేష్ కుమార్, వెలుగు ఏపీ డి దేగలయ్య, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి ఎన్ నాయుడు,అన్ని మండలాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, అన్ని మండలాలకు సంబంధించిన ఆటో డ్రైవర్లు, మహిళా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేతులు కలిపి.... ప్రాణం నిలిపి

## అపస్మారక స్థితిలో ఉన్న మహిళకు ప్రాణం పోసిన ఎన్టీఆర్ జిల్లా ఉన్నతాధికారులు

**- స్వయంగా వెళ్లి అంబులెన్స్ ను తీసుకువచ్చిన నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు**

**-కుప్పకూలిన మహిళకు సపర్యలు చేసిన డీసీపీ కేజీవి సరిత**

**-నాడి కొట్టుకోవడం లేదని గ్రహించి తక్షణ చికిత్స చేసి ప్రాణం నిలిపిన డిఎంహెచ్వో డాక్టర్ సుహాసిని**

**-విజయవాడ ముఖ్యమంత్రి సభలో ఘటన**

**-ఆసుపత్రిలో కోలుకుంటున్న బాధితురాలు**

**విజయవాడ/ "ఎల్లో సింగం" ప్రతినిధి:** వైద్య, పోలీస్ శాఖల ఉన్నతాధికారుల సత్వర స్పందనతో ఓ మహిళ ప్రాణాలు నిలిచాయి. హోదాలను పక్కనపెట్టి బాధితురాలి కాళ్ళను పట్టుకొని చేసిన చికిత్స ఆమెకు పునర్జన్మను ప్రసాదించింది. ముఖ్యమంత్రి పాల్గొన్న "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం సభలో జరిగిన ఈ సంఘటన అధికారుల సేవా దృక్పథానికి సజీవ తార్కాణంగా నిలుస్తోంది.విజయవాడ వాంబే కాలనీ ఏఎస్ నగర్ కు చెందిన గట్టి నాగజ్యోతి శనివారం జరిగిన "ఆటో డ్రైవర్ల సేవలో" సభకు హాజరైంది. శాశ్వత మానసిక వైకల్యం (మెంటల్ రిటార్డేషన్) ఉన్న తన ఐదు సంవత్సరాల కుమార్తెకు ప్రభుత్వ సాయం కోసం వచ్చిన ఆమె ఉన్నట్టుండి కుప్పకూలిపోయింది. ఆమెను గమనించిన విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు స్వయంగా వెళ్లి అంబులెన్స్ ను తీసుకువచ్చారు. అక్కడే ఉన్న పోలీస్ డిప్యూటీ కమిషనర్ కేజీవి సరిత ఆమెను ఒడిసి పట్టుకున్నారు. తన కాళ్ళను చాపి చేతులతో రాపిడి కలగజేశారు. దీన్ని గమనించిన ఎన్టీఆర్ జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ సుహాసిని హుటాహుటిన బాధితురాలి వద్దకు వచ్చారు. నాగజ్యోతి నాడి కొట్టుకోవడం లేదని, పరిస్థితి విషమంగా ఉందని గ్రహించారు. బాధితురాలు సెరిబ్రల్ ఎనాక్సియా (మెదడుకు ఆక్సిజన్ అందకపోవటం) కు గురైందని గుర్తించి తక్షణం ఆమె కాళ్ళను తన భుజంపై ఉంచుకొని మెదడుకు రక్తప్రసరణ జరిగేలా చేశారు. ఈ చర్య వల్ల బాధితురాలిలో నాడీ స్పందనలు మొదలయ్యాయి. వెంటనే ఆమెను అంబులెన్సులో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం నాగజ్యోతి ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. నాగజ్యోతికి పునర్జన్మ ప్రసాదించిన ఉన్నతాధి.కారులను ప్రజలు, అధికారులు ప్రశంసిస్తున్నారు. శాశ్వత మానసిక వైకల్యం ఉన్న తన ఐదేళ్ల చిన్నారిని ప్రభుత్వం ఆదుకోవాలని నాగజ్యోతి కోరుతున్నారు.





# రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం

## నెరవేరిన మరో హామీ "ఆటో డ్రైవర్ల సేవలో

**- రాష్ట్రంలో 2,90,669 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ 436 కోట్లు జమ**
**- ఏలూరు జిల్లాలో 10,655 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ 15.98 కోట్లు జమ**
**-ఆటో డ్రైవర్లు దసరా సంతోషం నేడే**
**-శ్రమజీవులకు గౌరవం, స్వవలంబనకు మరింత ప్రోత్సాహం**
**-ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లుకు ఏడాదికి రూ 15 వేలు ఆర్థిక సాయం సద్వినియోగం చేసుకోవాలి**
**-రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**

ఏలూరు/ నూజివీడు/ "ఎల్లో సింగం" ప్రతినిధి/
నూజివీడులో శనివారం సాయంత్రం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ఖాకీ డ్రస్ ధరించి , పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి సభాస్థలికి భారీ ఎత్తున ఆటోలతో ర్యాలీ, ఆటోను స్వయంగా నడిపి సభాస్థలిగా చేరుకున్న మంత్రి పార్థసారథి. మంగళహారతులతో ఘన స్వాగతం పలికి మంత్రి నుదుటన మహిళలు కుంకుమ తిలకందిద్దారు.నూజివీడులోని ప్రభుత్వ ఆసుపత్రి వెనుకవైపుగల నందనంతోటలో ఏర్పాటు చేసిన "ఆటో డ్రైవర్ సేవలో" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. ఆటో డ్రైవర్లు సన్మానం చేసి, నూజివీడు నియోజవర్గం 1996 మందికి రూ 2.99 కోట్లు నమూనా చెక్కును ఆటో డ్రైవర్లకు మంత్రి కొలుసు పార్థసారథి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రం, ప్రతి నియోజకవర్గం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఒక పండుగ వాతావరణంలో జరిగాయని, ప్రతి ఆటో డ్రైవరు ఇంటికి వెలుగులు నింపాయని అన్నారు. గత ప్రభుత్వం 10 వేలు చొప్పున 2.30 లక్షలు మందికి రూ 230 కోట్లు మాత్రమే ఇచ్చారని, మన ప్రజా ప్రభుత్వం 15 వేలు చొప్పున 2.91 లక్షలు మందికి రూ 436 కోట్లు అందజేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందని, ఎన్నికల్లో ఇవ్వని హామీలు కూడా నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని క్రొత్తపథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. దీపం పథకం -2 ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి ఒక ఏడాదికి ఉచితంగా మూడు గ్యాసు సిలిండర్లు ఇస్తున్నామన్నారు. దీనివలన ఒక ఏడాదికి 2,500 కోట్లు అదనపు భారమని అయినా కూడా ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న ఒక మంచి కార్యక్రమం అన్నారు. సమాజాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి, నిరుపేదలను ఆదుకోవాలని అన్నారు. స్త్రీశక్తి పథకం రాష్ట్రంలో 1 కోటి 85 వేలు మంది మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఉచితంగా ప్రయాణాలు చేస్తున్నారని తెలిపారు. తల్లికి వందనం కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి రూ 15 వేలు చొప్పున అందిస్తున్నామని అన్నారు. ఆటో డ్రైవర్ల గ్రీన్ టాక్స్ నుండి వెసులుబాటు కల్పించి ఆదుకున్నామన్నారు. తక్కువ సమయంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం విజయవంతం చేసిందని, ఎక్కడయినా ఒకటి లేక రెండు అర్హులు ఉంటే సంబంధిత ధృపత్రాలతో సచివాలయంలో నమోదు చేసుకోవాలని, వారికి కూడా తప్పనిసరిగా లబ్ధిని అందజేస్తామన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకు స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందేనని, పథకం వల్ల నష్టంవాటిల్లు తోందని డ్రైవర్లు చెప్పడంతో స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో వారికి రూ 15 వేలు ఆర్థిక సాయం అందిస్తామని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని లాంఛనంగా ముఖ్యమంత్రి విజయవాడలో






ప్రారంభించారని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సూపర్ జీఎస్టి ప్రకటించారని దీనివలన ఆటో డ్రైవర్ల సోదరులకు క్రొత్త ఆటో కొనుగోలు చేసుకుంటే రూ 24 వేలు వరకు తగ్గుతుందని, అలాగే స్పేర్ పార్ట్స్ , కుటుంబ అవసరాలకు ఏది కొనుగోలు చేసినా జీఎస్టీ ద్వారా మనకు కొంత ఆదా అవుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, విజయవాడ ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, జెడ్పీ సిఇవో యం.శ్రీహరి, ఉప రవాణా కమీషనరు కరీం, కమర్షియల్ టాక్స్ సహాయ కమీషనరు శ్రీనివాసరావు మండల వివిధ శాఖల అధికారులు, యంపిపి ఆరేపల్లి శిరీష, పురపాలక సంఘం వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, పురపాలక సంఘం కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ నగరంలో గాంధీ జయంతి రోజునే మాంసం - మద్యం విక్రయాలు

# ప్రజల ఆగ్రహం

విజయవాడ, "ఎల్లో సింగం" ప్రతినిధి:
దేశమంతా మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అహింస, శాంతి, సత్యం అనే విలువలను స్మరించుకుంటున్న వేళ, విజయవాడ నగరంలో పరిస్థితి విరుద్ధంగా సాగింది. గాంధీ జయంతి నాడు నాన్ వెజ్ బిర్యానీలు, చికెన్, మటన్‌తో పాటు మద్యం కూడా హోటళ్లలో, బహిరంగ ప్రదేశాల్లో బహిరంగంగానే విక్రయించబడ్డాయి. ప్రజల మనోభావాలను అవమానిస్తూ, భారత రాజ్యాంగాన్ని, ప్రభుత్వ ఆదేశాలను తేలిగ్గా తీసేస్తూ, లైసెన్స్ ఉన్నా లేకపోయినా అనేక హోటళ్లు, రెస్టారెంట్లు, మద్యం దుకాణాలు విచ్చలవిడిగా వ్యాపారం సాగించాయి. ప్రభుత్వ నిషేధాలు ఉన్నప్పటికీ, వాటిని పాటించకపోవడమే కాకుండా, "ఎందుకు అమ్మకూడదు?" అంటూ హోటల్ యజమానులు ఎదురుతిరిగిన తీరు సంచలనంగా మారింది.

**ప్రజల ఆగ్రహం -అధికారుల చేతకానితనం**

ఈ పరిస్థితిపై నగరవాసులు తీవ్రంగా స్పందిస్తున్నారు. "గాంధీ జయంతి నాడు కనీసం గౌరవం చూపించకపోతే ప్రజాస్వామ్యానికి అర్థమేంటి? చట్టాలు అమలు చేయాల్సిన అధికారులు కళ్ళు మూసుకుని కూర్చుంటే ఇక ఈ దేశంలో నియంత్రణ అనే పదమే మిగిలిపోదు" అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సమాజంలో సాంఘిక విలువలను కాపాడాల్సిన సమయంలో, ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రశ్నలు తలెత్తుతున్నాయి**

నిషేధాలు ఉన్నప్పటికీ ఎవరి కింద ఈ వ్యాపారాలు సాగుతున్నాయి?
ప్రభుత్వమే ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోకుండా హోటళ్లు, మద్యం దుకాణాలు ఎవరి ధైర్యంతో ఇలా వ్యవహరిస్తున్నాయి?
ఈ స్థితిలో ప్రభుత్వ గౌరవం, రాజ్యాంగ బలం ఎక్కడ కనిపిస్తున్నాయి?
మహాత్మా గాంధీ జయంతి నాడు దేశ ప్రజలు అహింసా మార్గం, నైతిక విలువలను స్మరించుకుంటే, విజయవాడలో మాత్రం ఈ విలువలకు విరుద్ధంగా మాంసం, మద్యం విక్రయాలు సాగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. దీనిపై అధికార యంత్రాంగం తక్షణమే సీరియస్ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ఆటో డ్రైవర్ల సేవలో పాల్గొన్న మంత్రి సంధ్యారాణి....





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు లో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ, మరి యు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్ గుమ్మిడి సంధ్యారాణి ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా శనివారం ఆటోలతో ర్యాలీని ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ప్రారంభించి డిగ్రీ కళాశాల వరకు ఆటోలోనే ప్రయాణం చేశారు.ఆటో డ్రైవర్లు మరియు మాక్సిక్యాబ్ డ్రైవర్ల సేవల కోసం ఆటో డ్రైవర్లు మరియు మాక్సిక్యాబ్ డ్రైవర్ల సేవల కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా 2,90,669 మంది ఆటో లబ్ధి దారులకు సంవత్సరానికి రూ.15వేలు చొప్పున 435 కోట్లు అందించే పథకాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సాలూరు లో నిర్వహించిన బహిరంగ సభలో ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేసి వారితో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు..

# ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**-పివో పవార్ స్వప్నిల్ జగన్నాథ్**

**-నియోజకవర్గ ఇన్చార్జి పడాల భూదేవి**



సీతంపేట అక్టోబర్ 4(ఎల్లో సింగం)
ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వంపెద్దపీట వేస్తుందని బి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్అన్నారు. శనివారం సీతంపేట ఐటిడిఏ లోని ఎస్.ఆర్ శంకరన్ మీటింగ్ హాల్లోఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభ కార్యమం నిర్వహించారు. ఈసందర్భంగా పీవో మాట్లాడుతూ మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఫ్రీ బస్సుసదుపాయం కల్పించడంతో ఆటో డ్రైవర్లు ఇబ్బందులు ఎదుర్కోవలసివస్తుందని గ్రహించిన ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించిఏడాదికి రూ.15,000 లు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వంఇస్తోన్న ఈ డబ్బును కుటుంబ సంక్షేమానికి మాత్రమే వినియోగించాలని, ముఖ్యంగా పిల్లల చదువులకై వెచ్చించి వారు ఉన్నతంగా చదివేలా కృషిచేయాలని అన్నారు. అదే విధంగా తాను కూడా ఒక ఆటో డ్రైవర్ కుమారుడినేనని ఆటో డ్రైవర్ల యొక్క కుటుంబ పరిస్థితులు, వాళ్ళ కష్టాలుఎలా ఉంటాయో తనకు తెలుసునని అన్నారు. మా నాన్న ఎంతో కష్టపడి నన్నుచదివించి ఈ స్థాయికి తీసుకొచ్చారని అన్నారు. కాబట్టి ప్రభుత్వం కల్పిస్తున్నఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని పిల్లల భవిష్యత్ కొరకు వెచ్చించాలనిసూచించారు. అదే విధంగా ప్రతీరోజు మీ విధినిర్వహణలో రవాణాశాఖ వారినిబంధనలను సక్రమంగా పాటించాలని, ఆటో ఫిట్నెస్ ఎల్లప్పుడు సరిచేసుకోవాలని అన్నారు. ప్రయాణికుల భద్రత పట్ల బాధ్యత కలిగివ్యవహరించాలని సూచించారు. ఈసందర్భంగా పాలకొండ నియోజకవర్గంలోని 1251 మంది లబ్ధిదారులకు గాను రూ.1,87,65,000 రూపాయలనమూనా చెక్కును ఐటిడిఏ పీవో మరియు టిడిపి పాలకొండ నియోజకవర్గంఇంచార్జ్ పడాల భూదేవి చేతుల మీదుగా ఆటోడ్రైవర్లకు అందించారు. ఈసందర్భంగా భూదేవి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కోటం ప్రభుత్వంముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ప్రజలకు ఇచ్చిన మాటనిలబెట్టుకున్నా ఎన్ని కష్టనష్టాలు రాష్ట్రంలో ఉన్న సూపర్ సిక్స్ పథకాలనుఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నారని పడాలభూదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులునారా చంద్రబాబు నాయుడు విజయవాడలో ఆటో డ్రైవర్ల సేవలో పథకంప్రారంభం సందర్భంగా లబ్ధిదారులనుద్దేశించి ఆయన చేసిన ప్రసంగాన్నిఎల్ఎస్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రదర్శించడం జరిగినది. అంతకుముందు పాలకొండనుంచి సీతంపేట వరకు ఆటోలతో ర్యాలీగా రావడం జరిగినది. ఈకార్యక్రమంలో సుమారు 400 నుంచి 500 మంది వరకు లబ్ధిదారులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు సవరతోటమొఖలింగం, నిమ్మల నిబ్రం, సవర మాలయ్య, జనసేన మండలఅధ్యక్షుడు మండల విశ్వనాథం, ఐటిడిఏ ఏవో వి.సునీల్, మోటార్ఇన్స్పెక్టర్ వేణుగోపాలరావు, పశు సంవర్ధక శాఖ జేడి మన్మధరావుప్రతినిధులు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో రియల్ రంగానికి ప్రభుత్వ నిర్ణయాల బూస్ట్ !

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగం తిరిగి గాడిలో పడటానికి ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తోంది. భవన నిర్మాణ , లేఅవుట్ ఆమోదాల సరళీకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థ, అమరావతి అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు, భూ వివాదాల తగ్గింపు వంటి అనేక చర్యలు తీసుకుంది.రాష్ట్ర ప్రభుత్వం ఏపీ భవన నియమాలు-2017 , ఏపీ భూమి అభివృద్ధి నియమాలు-2017లో మార్పులు తీసుకుని, రియల్ ఎస్టేట్ రంగాన్ని బలోపేతం చేసింది. లేఅవుట్‌లలో కనీస రోడ్డు వెడల్పును 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించారు. గేటెడ్ కమ్యూనిటీలకు , హై-రైజ్ భవనాలకు ఆమోదాలు సరళీకరించారు. 30 మీటర్లకు పైబడిన భవనాలకు మాత్రమే పర్యావరణ డెక్ అనుమతులు అవసరం, ఐదు అంతస్తులకు దిగువ భవనాలకు ఆమోదాలు అవసరం లేదు. 500 చదరపు మీటర్లు మించిన ప్లాట్లలో సెల్లార్లు నిర్మించవచ్చు. టీడీఆర్ బాండ్ కమిటీలో రెవెన్యూ అధికారులు, సబ్-రిజిస్ట్రార్లను తొలగించి, ప్రక్రియలను వేగవంతం చేశారు.దేశంలో మొదటిసారిగా భవన, లేఅవుట్ ఆమోదాలకుటీడీఆర్ బాండ్ కమిటీలో రెవెన్యూ అధికారులు, సబ్-రిజిస్ట్రార్లను తొలగించి, ప్రక్రియలను వేగవంతం చేశారు.దేశంలో మొదటిసారిగా భవన, లేఅవుట్ ఆమోదాలకు ఏకీకృత సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను అమలు చేస్తున్నారు. ఇది బిల్డర్లకు సమయాన్ని ఆదా చేస్తుంది. హై-రైజ్ భవనాలకు సడలింపులు, నాన్-హై-రైజ్ భవనాల ఎత్తును 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు పెంచారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం, రెపో రేట్ కట్‌తో హౌసింగ్ లోన్లు చౌకగా దొరకడం మరింత మేలు చేస్తోంది.నాలా చట్టాన్ని రద్దు చేసి, వ్యవసాయ భూములను నాన్-అగ్రికల్చరల్ ఉపయోగాలకు మార్చడానికి సౌలభ్యం కల్పించారు. విశాఖపట్నం, విజయవాడలో మెట్రో రైలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్, హైవేల విస్తరణ వంటి మౌలిక సదుపాయాలు కూడా రియల్ ఎస్టేట్ రంగానికి బలం చేకూరుస్తున్నాయి. ఈ నిర్ణయాలతో రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగం 2025లో 15-20 శాతం వృద్ధి చెందుతుందని నిపుణులు అంచనాలు మార్కెట్ వర్గాలు వేస్తున్నాయి.




# దుర్గమ్మను దర్శించుకున్న

## ఎమ్మెల్యే బేబినాయన...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
మండలంలోని జగన్నాధపురం గ్రామంలో ఆ గ్రామ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు శనివారం ఉదయం ఎమ్మెల్యే బేబినాయన, జగన్నాధపురం గ్రామ పెద్దలు రౌతు రామమూర్తి నాయుడు దుర్గమ్మను దర్శించుకుని వారికి అర్చకులు వేమకోటి ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు జరిపారు.దుర్గమ్మ సన్నిధానం ఖర్చులకు ఎమ్మెల్యే బేబినాయన జగన్నాధపురం గ్రామ పెద్ద రౌతు రామమూర్తి నాయుడు చేతుల మీదుగా 10 వేలు రూపాయలను విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు...



ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా,ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - నియోజకవర్గ పెద్దాయన - శాసనసభ్యులు శ్రీ డాక్టర్ కామినేని శ్రీనివాస్ నేతృత్వంలో " ఆటో డ్రైవర్ సేవలో పథకం " కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మంగినేని రామకృష్ణ,రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు(రాజీ), జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటిలింగం బాబు (కె.కె బాబు),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,టిడిపి మైనారిటీ నాయకులు యమ్.డి ఉస్మాన్,దైతగుంధ రామస్వామి,వేల్పూరి చంద్రమోహన్, రవాణా శాఖ అధికారులు,మండల ప్రజా పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆటో డ్రైవర్ తదితరులు పాల్గొన్నారు.




ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా,ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - నియోజకవర్గ పెద్దాయన - శాసనసభ్యులు శ్రీ డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి నేతృత్వంలో " ఆటో డ్రైవర్ సేవలో పథకం " కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మంగినేని రామకృష్ణ,రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు(రాజీ), జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటిలింగం బాబు (కె.కె బాబు),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,టిడిపి మైనారిటీ నాయకులు యమ్.డి ఉస్మాన్,రవాణా శాఖ అధికారులు,మండల ప్రజా పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆటో డ్రైవర్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమం

## పశ్చిమ లో సంఘీభావం వ్యక్తం చేసిన ఆటో డ్రైవర్లు



విజయవాడ, (ఎల్లో సింగం)
ఆటో డ్రైవర్ల కోసం కూటమి ప్రభుత్వం "ఆటో డ్రైవర్ల సేవలో" అనే కొత్త పథకానికి శ్రీకారం చుట్టడంతో పశ్చిమ లోని ఆటో డ్రైవర్లు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సంఘీభావం వ్యక్తం చేశారు 45 వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య ఆధ్వర్యంలో సితార ఆటో స్టాండ్,రంగా యూనియన్ ఆధ్వర్యంలో సితార సెంటర్ నుంచి చిట్టినగర్ సర్కిల్ వన్ కార్యాలయం వరకు ఆటో డ్రైవర్లు సంఘీభావం తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య ముఖ్య అతిథులుగా పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య మాట్లాడుతూ ఇటీవల స్త్రీ శక్తి పథకం లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు ఆర్థిక వెసులు బాటు కల్పించడానికి "ఆటో డ్రైవర్ల సేవలో" భాగంగా అర్హులైన డ్రైవర్లందరికి రూ 15000 వేల చొప్పున జమ చేసేందుకు సిద్ధమయ్యారన్నారు ఆటో డ్రైవర్లందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని రంగాల్లో ఆర్థిక ప్రగతిని సాధించిందని కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య తెలిపారు. సర్కిల్ వన్ కార్యాలయం లో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రజలందరూ వీక్షించడానికి వీలుగా చిట్టినగర్ సర్కిల్ వన్ కార్యాలయ ఆవరణలో స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కమిషనర్ ఎ సీ(పీ) చంద్రశేఖర్, వెస్ట్ స్పెషల్ ఆఫీసర్ రవీంద్రరావు, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జీ వి ఎస్ ఎన్ మూర్తి, యంగ్ ప్రొఫెషనల్ కాకర్ల ప్రేమ్ దీప్, ఎన్డీఏ కూటమి నేతలు నాగోతి రామారావు, వేంపలి గౌరీ శంకర్, పత్సవ మల్లికార్జున,పోతినిడీ లోకేష్, బెవర మురళి సుజనా మిత్రా కోఆర్డినేటర్లు స్థానిక ప్రజలు పాల్గొని "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమాన్ని వీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు.





ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా,ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - నియోజకవర్గ పెద్దాయన - శాసనసభ్యులు శ్రీ డాక్టర్ కామినేని శ్రీనివాస్నేతృత్వంలో " ఆటో డ్రైవర్ సేవలో పథకం " ప్రారంభించిన సందర్భంగా ఆటో డ్రైవర్ల బ్యాంకు ఖాతా లో 15,000/- రూపాయలు జమ చేయడం జరిగింది.లబ్దిదారులను స్వయంగా అడిగి తెలుసుకున్న మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు, జనసేన నాయకులు మంగినేని రామకృష్ణ,జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటిలింగం బాబు (కె.కె బాబు),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,టిడిపి మైనారిటీ నాయకులు యమ్.డి ఉస్మాన్,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్,ఆటో డ్రైవర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 26 రిక్షాలు పంపిణీ



విజయవాడ, (ఎల్లో సింగం)
సెంట్రల్ నియోజకవర్గం లోని 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేట దేవినేని వెంకట రమణ మున్సిపల్ హై స్కూల్ వద్ద శనివారం కేర్ టు యాక్షన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తిరువేపాకుల కుటుంబాలకు మొత్తం 26 రిక్షాలను, సుమారు రూ.4 లక్షల 60 వేల విలువైన తోపుడు రిక్షాలను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ:- ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పలు పథకాలు అమలు చేస్తోందనీ, ముఖ్యంగా వెనుకబడిన బీసీ, ఎస్సీ, మైనార్టీ వర్గాలకు అనేక రకాల సహాయాలు అందిస్తున్నామని, పిల్లలు చదువుకోడానికి 15 వేల రూపాయలు తల్లికి వందనం పథకం ద్వారా ఆర్థిక సాయం, విద్యార్థులకు ఉచిత బస్సు సదుపాయం వంటి పథకాలతో పాటు, మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఇలాంటి ఎన్జీవో సంస్థలు కూడా ప్రభుత్వం తరహాలో తమ శక్తి మేరకు సహాయం చేస్తే, సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని, కేర్ టు యాక్షన్ సంస్థ ఇప్పటివరకు ఎంతోమంది విద్యార్థుల చదువుకు సహాయం చేసిందని, అలానే భర్తను కోల్పోయిన మహిళలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తుందన్నారు.

కేర్ టు యాక్షన్ ఆర్గనైజేషన్స్ కూడా తమ శక్తికొలది సమాజానికి సేవ చేస్తున్నాయి, ఇంకా వాళ్ళకి మెరుగైనటువంటి సదుపాయాలు మరియు మెరుగైనటువంటి అవకాశాలొచ్చే పరిస్థితిని కల్పించడానికి కృషి చేస్తున్నారు అని, ఇవాళ %పా% 4 లో భాగంగా, రాష్ట్రంలో ఉన్నటువంటి దనికులు, లేనివాళ్లకు అనేక రూపాల్లో సహాయం చేస్తాం అని ప్రకటించారు అన్నారు. P4 లో చదువు విషయంలో కానీ, వ్యాపారపరంగా, ఉద్యోగ పరంగా అనేక రకాలుగా పేదవారికి సహాయం చేస్తున్నారు,ఈ స్వచ్ఛంద సంస్థ నియోజకవర్గంలో చాలా కార్యక్రమాలు చేశారు అని, వీరిని ఉదయపూర్వకంగా అభినందిస్తూ రాబోయే రోజుల్లో వీళ్ళు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, ప్రజల నుంచి మంచి పేరు తెచ్చుకోవాలి అని, ఇవాళ ఎవరైతే చిరువ్యాపారులు ఉన్నారో, వాళ్ళందరికీ కూడా గుర్తింపు కార్డులు ఐడీ కార్డులిస్తాం అని, ఐడీ కార్డుల ద్వారా లోన్లు ?15,000 సూరిటీ లేకుండా అందిస్తాం, ఆ లోల్లు కట్టుకుంటే ?30,000 కూడా ఇప్పిస్తాం, అన్ని రకాలుగా ప్రభుత్వ పరంగా ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా సహాయం అందిస్తాం అన్నారు. ఈ కార్యక్రమాలు సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, ముఖ్యంగా చిరు వ్యాపారులకు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు మరియు నిరుద్యోగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి అని, ఈ పథకాలు వారి జీవితాల్లో సానుకూల మార్పులను తీసుకువస్తాయి మరియు వారిని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేస్తాయి అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో:- రాష్ట్ర నాగవంశ సాధికార చైర్మన్ ఎరుబోతు రమణారావుఎరుబోతు రమణ రావు, డివిజన్ అధ్యక్షులు %వాని% కబీర్, తిరుపతి, ఇమ్మానుయేల్, శ్రీను, లీల, సరోజినీ, శృతి, రేణుక, దుర్గా, ఆదిబాబు, బుజ్జి, ట్రస్ట్ యాజమాన్యం జాన్సీ, కమల, గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణం మార్పు-ప్రభావాలపై రైతులకు శిక్షణ



సీతంపేట అక్టోబర్ 4(ఎల్లో సింగం)
మండలంలోని పూతికవలస పంచాయతీ తుంబలిలో వెలుగు అసోసియేషన ఆధ్వర్యంలో వాతావరణం మార్పు - ప్రభావాలపై రైతులకు శిక్షణకార్యక్రమం నిర్వహించారు. రీసోర్స్ పర్సన్ పాలకనాగేశ్వరావు గ్రీన్ హౌస్ అంటే ఏమిటి? దానిఉపయోగాలు, వాతావరణం మార్పు వల్ల కలిగేప్రభావాలు కోసం, అడవి పెంచడం వల్ల కలిగేలాభాలు, అడవిలో దుంపలు, ఆకుకూరలు, మందులుఉపయోగాల గురించి వివరించారు. చిరుధాన్యాలుకొర్ర, సామ, రాగులు ఉపయోగాలు తెలిపారు. పంటదిగుబడి పెంచేందుకు మెలుకువ్వలు, జీడీ వాతావరణం మార్పు వల్ల కలిగేప్రభావాలు కోసం, అడవి పెంచడం వల్ల కలిగేలాభాలు, అడవిలో దుంపలు, ఆకుకూరలు, మందులుఉపయోగాల గురించి వివరించారు. చిరుధాన్యాలుకొర్ర, సామ, రాగులు ఉపయోగాలు తెలిపారు. పంటదిగుబడి పెంచేందుకు మెలుకువ్వలు, జీడీ ఫ్లనింగ్వల్ల ఉపయోగాలు వివరించారు. వరి లైన్ షోయింగ్ వాటి, పురుగు మందులు బదులుగా నీమస్త్రం, జిల్లేడుద్రావణం, పంచపత్ర కాషాయం, వేపనూనె ఉపయోగించాలని, రసాయనిక మందులు బదులుగాఘనజీవామృతం, ద్రావజీ వామృతం, గోకృపామృతం ఉపయోగించి మంచి పంటను పొంది ఆరోగ్యంపెంచుకోవాలని చెప్పారు. ఈ శిక్షణకుతుంబలి, తుంబలిగూడ, తుంబలినడిమిగూడ గ్రామాల నుంచి48 మంది రైతులు పాల్గొన్నారు. వెలుగుఅసోసియేషన్ కో-ఆర్డినేటర్ ఆనంద్, మొబలైజర్బి. రామయ్య, కామేశ్వరరావు, వెలుగు సంస్థకార్యకర్తలు మజ్జయ్య, ఎ.రామారావు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన రెడ్ క్రాస్ సొసైటీగా నిలిపేందుకు కృషి చేస్తాం : జిల్లా కలెక్టర్



మచిలీపట్నం, (ఎల్లో సింగం)
దేశంలోనే ఆదర్శవంతమైన కృష్ణా జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీగా నిలిపేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశపు మందిరములో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కృష్ణా జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నూతన మేనేజ్మెంట్ కమిటీని ఏర్పాటు చేశారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి ఉద్యమ కార్యకర్త డాక్టర్ దాసరి రామకృష్ణ ప్రసాద్ ను జిల్లా కమిటీ చైర్మన్ గా, సిర్విశెట్టి భాస్కర్ ను వైస్ చైర్మన్ గా నియమించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎలాంటి స్వార్థం లేకుండా సేవా దృక్పథంతో అంకితమైన సేవలను అందిస్తున్న సంస్థ అని పేర్కొన్నారు. 1859లో యుద్ధంలో గాయపడిన సైనికుల పరిస్థితిని చూసి చలించిపోయిన స్విస్ వ్యాపారవేత్త జీన్ హెన్రీ డ్యూనంట్, మానవతా సేవకు రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు.